


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 143, పేజీలు - 08
శనివారం, నవంబర్ 1, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## ప్రాణాలు తీస్తున్న గాలి

### - వాయు కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీవాసులను వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరితంగా మారిన గాలితో జనం విలవిలలాడిపోతున్నారు. గొంతు నొప్పి, శ్వాసకోశ సమస్యల తీవ్రత పెరగడం, ఊపిరి ఆడకపోవడం వంటి ఫిర్యాదులతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. లోకల్‌సర్కిల్స్ అనే స్వచ్ఛంద సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలోని 75 శాతం ఇళ్లలో ఒక్కరు కంటే ఎక్కువ మంది కోవిడ్, ఫ్లూ లేదా వైరల్ ఫీవర్ వంటి లక్షణాలతో బాధపడుతున్నారు. ఢిల్లీ, నొయిడా, గురుగ్రామ్,

2లో..



## ఆరెస్సెస్‌ను నిషేధించాల్సిందే

### - పటేల్ ను ముందుపెట్టి ఖర్గే డిమాండ్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్)ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఆరెస్సెస్ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధించారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల సమస్య తలెత్తడానికి ఆరెస్సెస్, బీజేపీ కారణమని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో నిషేధించాలనేది తన అభిప్రాయమన్నారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. జాతి ఐక్యతకు వారు ఎంతో చేశారని అన్నారు. ఆరెస్సెస్ నిషేధం అంశంపై కూడా ఆయన స్పందించారు.

2లో..



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

### - జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి ప్రచారం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో పోటీ పెట్టకూడదనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆరోపించారు.

2లో..



## వరద బాధితులకు
# సీఎం రేవంత్ పరిహారం

### - వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షలు
### - ఇళ్లు మునిగిన వారికి రూ. 15 వేలు - ఎకరా పంట నష్టానికి రూ. 10 వేలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మొంథా తుఫాను కారణంగా చోటు చేసుకునే వరదలలో ప్రాణం కోల్పోతే ఆ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇస్తామని తెలంగాణ సీఎం రేవంత్ వెల్లడించారు. ఇక పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయలు చొప్పున పరిహారం అందిస్తామన్నారు. మొంథా తుఫాను ప్రభావంతో వరంగల్, హన్మకొండ జిల్లాలలో వరద ప్రభావిత ప్రాంతాలలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు.



### వరంగల్ వరద బాధితులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

హన్మకొండ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏరియల్

2లో..

## ప్రజల గోస తీర్చే ఛాన్స్
# జూబ్లీహిల్స్ ఓటర్లకు వచ్చింది

### కాంగ్రెస్‌కు డిపాజిట్ రాకూడదన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. సిట్టింగ్ స్థానమైన జూబ్లీహిల్స్‌ను తిరిగి కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే అందుకు అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. అన్ని రాజకీయ పార్టీల కంటే వ్యూహాత్మకంగా అభ్యర్థిని తొలుత ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలోనూ వేగం పెంచింది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణిని అభ్యర్థిగా ప్రకటించింది. ఆమెపై ఉన్న సానుభూతి వర్కౌట్ అవుతుందని కూడా పార్టీ నాయకత్వం భావించింది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా


2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి
# మరో రెండు నెలల గడువు

### - సుప్రీంను కోరిన తెలంగాణ స్పీకర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీలో 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులపై సుప్రీంకోర్టు నిర్ణయించిన మూడు నెలల గడువు ముగిసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. జూలై 31న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, అంటి-డిఫెక్షన్ చట్టం కింద దాఖలైన పిటిషన్లపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు ఆదేశించింది. ఆరుగురు ఎమ్మెల్యేల విచారణ షెడ్యూల్ ఇంకా విడుదల చేయలేదు. మిగతా విచారణలకు మరో రెండు నెలల (8 వారాల) సమయం కోరుతూ సుప్రీంకోర్టును స్పీకర్ అభ్యర్థించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లోంచి కాంగ్రెస్‌లోకి పది మంది

2లో..



## మొంథా తుపాను నష్టం
# ఐదువేల కోట్లకుపై మాటే

### ఫేక్ ప్రచారాన్ని పట్టించుకోవద్దన్న సీఎం చంద్రబాబు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో మొంథా తుపాను ధాటికి దాదాపు ఐదు వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ప్రాథమిక అంచనాలు వేసింది. పూర్తి అంచనాలు వచ్చిన తర్వాత కేంద్రానికి లెక్కలు పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో చాలా వరకు నష్టాన్ని తగ్గించామని లేకుంటే ఎవరూ ఊహించని స్థాయిలో విధ్వంసం ఉండేదని పేర్కొన్నారు. ఇప్పుడు జరిగిన నష్టమంతా మన చేతుల్లో లేదని పేర్కొన్నారు. తుపాను సమయంలో ప్రజల కోసం క్షేత్రస్థాయి అధికారుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు అంతా బాగా పని చేశారని, టీం వర్క్ చేస్తే ఫలితాలు ఇలా ఉంటాయని ముఖ్యమంత్రి కొనియాడారు. అంతా కలిసి ఒకే మైండ్‌సెట్‌తో పని చేసి తీవ్ర తుపానును ఎదుర్కొన్నామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గురవారం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు ప్రపంచంలో ఏ దేశం వాడుకోని

2లో..



## తెలంగాణ మంత్రిగా
# అజారుద్దీన్ ప్రమాణం

### - మైనార్టీ సంక్షేమం లేదా క్రీడా శాఖ కేటాయించే ఛాన్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ క్రికెటర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ, మహ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అజారుద్దీన్ కృతజ్ఞత తెలియజేశారు. సహచర మంత్రులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. అజారుద్దీన్ రాకతో తెలంగాణ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఆయనకు ఏ శాఖలు కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతానికి చాలా శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. మైనార్టీ సంక్షేమం, విద్యా, హోంశాఖ అన్నీ కూడా రేవంత్ తన వద్దే ఉంచుకున్నారు. ఇందులో ఏ శాఖను

2లో..

## తుఫాను బాధితులకు
# ఉదారంగా సాయం అందాలి

### - అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా

2లో..

## విద్యార్థులకు రూ.1000,
# కూలీలకు రూ.600

### జూబ్లీహిల్స్ ప్రచారంలో పండగే




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికకు సమయం దగ్గర పడుతోంది. దీంతో పార్టీలన్నీ ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచాయి. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం సభలు, సమావేశాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో అన్ని పార్టీల నేతలు ఫుల్లు బిజీగా ఉన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కార్మికుల అడ్డాలు వెలవెలబోతున్నాయి. మొన్నటి వరకు ఉదయం 8 గంటల కల్లా కూలీలతో రద్దీగా ఉండే పలు ప్రాంతాలు గత కొన్ని రోజులుగా ఖాళీగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే సాధారణ రోజుల్లో ఇక్కడ ఉదయం 8 గంటల వరకే కూలీలు వచ్చి పని ఇచ్చే వారి కోసం ఎదురు చూసేవారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమాలు మొదలైన నాటి నుంచి పరిస్థితి మారింది. అడ్డాల మీద కూలీలే కనిపించడం లేదు. కారణం రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాల కోసం దినసరి కూలీలను

2లో..

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

### - ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక ‘ఎక్స్’ ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం

2లో..

# ప్రాణాలు తీస్తున్న గాలి

ఫరీదాబాద్, ఘాజియాబాద్‌లోని 15 వేల మంది ఈ సర్వేలో పాల్గొన్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) గురువారం ఢిల్లీలో గాలి నాణ్యత 373 (అత్యంత దారుణం)గా నమోదయ్యింది. ముందు రోజు బుధవారం (279)తో పోల్చితే ఇది అధికం. ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు ఐఐటీ కాన్పూర్ మేఘమథనం ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. సాకేత్‌లోని మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైస్-ఛైర్మన్, ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణుడు డాక్టర్ వివేక్ నంగియా ప్రకారం.. గురువారం తమ ఆసుపత్రికి వచ్చిన 100 శాతం మందికి దీపావళి నుంచి అనారోగ్య లక్షణాలు తీవ్రమయ్యాయని ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. "మేము స్పష్టంగా గమనించిన విషయం ఏంటంటే.. ఇప్పుడు వస్తున్న వారంతా వాయు నాణ్యత తగ్గిపోయినప్పటి నుంచి దగ్గు, ఊపిరి ఆడకపోవడం, గుండెలో దడ, ముక్కు దిబ్బడ వంటి లక్షణాలు తీవ్రమయ్యాయని చెబుతున్నారు" అని ఆయన తెలిపారు. మరో ఆసుపత్రి వైద్యుడు కూడా ముక్కు దిబ్బడ, కళ్లలో మంటలు, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలతో వచ్చేవారు అధికంగా ఉన్నారని చెప్పారు. వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకునే శీతాకాలం నాలుగు నెలలు ఢిల్లీవాసులకు క్షణమొక యుగంలా నడుస్తుంది. సాధారణంగా ఐదేళ్లలోపు.. 65 ఏళ్లు కంటే ఎక్కువ వయసున్నవాళ్లే ప్రభావితమవుతారు. కానీ, దీని ప్రభావం అన్ని వయసుల వారిపైనా కనిపిస్తోందని డాక్టర్ నంగియా అభిప్రాయపడ్డారు. 'క్లుప్తంగా చెప్పాలంటే వయసు ప్రధాన అంశం కాదు, అంతర్లీన పరిస్థితులు, ఆరోగ్య కారణాలు ఉంటాయి' అని ఆయన అన్నారు. వాయు నాణ్యత దారుణంగా తగ్గిపోవడంతో చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ మేధా తెలిపారు. గత కొన్ని వారాలుగా శ్వాసకోశ సమస్యలతో తీసుకొచ్చే పిల్లల సంఖ్య పెరుగుతోందని వివరించారు. కళ్ల మంటలు, దురద వంటి సమస్యలతో వచ్చే బాధితులు కూడా ఎక్కువగా ఉన్నారని అన్నారు. కాంటాక్ట్ లెన్స్ లేదా ఇప్పటికే కంటి సంబంధిత సమస్యలు ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమవుతారని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు కళ్లద్దాలు ధరించాలని, చేతులతో కంటిని తాకడం చేయొద్దని, ఇంటికి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

# ఆరెస్సెస్‌ను నిషేధించాల్సిందే

దాని భావజాలం విషంతో సమానమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన వాతావరణాన్ని ఆరెస్సెస్ సృష్టించిందని మండిపడ్డారు. ఇదే విషయాన్ని పేర్కొంటూ సర్దార్ వల్లభాయ్ పటేల్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి లేఖ రాశారని తెలిపారు. పటేల్, నెహ్రూ మధ్య సత్సంబంధాలు ఉన్నప్పటికీ వారి మధ్య చీలిక తేవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కశ్మీర్ మొత్తాన్ని భారతదేశంలో కలపాలని పటేల్ అనుకున్నారని, కానీ నెహ్రూ ఆ ప్రయత్నాలను అడ్డుకున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. మోదీ వ్యాఖ్యలపై ఖర్గే పైవిధంగా స్పందించారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ కూడా స్పందించింది. దశాబ్దాల పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను కాంగ్రెస్ ఎందుకు విస్మరించిందని ప్రశ్నించింది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గతంలో పీజేఆర్ మరణించినప్పుడు బీఆర్ఎస్ దుర్మార్గంగా వారి అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత పీజేఆర్‌దేనని కొనియాడారు. అలాంటి పీజేఆర్‌పై పోటీకి దింపిన బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో కూడా సెంటిమెంట్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా ఈ ప్రాంతానికి వచ్చారా అని నిలదీశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే వారికి వాతలు పెట్టాలని ఓటర్లకు సూచించారు. నవీన్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని హామీ ఇచ్చారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి మరో రెండు నెలల గడువు

ఫిరాయించారు. వీరిపై అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పి. కౌశిక్ రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ పిటిషన్లపై స్పీకర్ విచారణలు జరుగుతున్నాయి. స్పీకర్ ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్యేల విచారణలు పూర్తి చేశారు. మిగతా ఆరుగురి విషయంలో షెడ్యూల్ విడుదల కాలేదు. జూలై 31న జస్టిస్ బెంచ్ జారీ చేసిన తీర్పులో ఎమ్మెల్యేలు విచారణను వాయిదా వేయకూడదు. మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలి అని ఆదేశించింది. అక్టోబర్ 24 నుంచి చేసిన విచారణలు కూడా పూర్తి కాకపోవడంతో, స్పీకర్ మిగతా కేసులకు 'విస్తృత విచారణ అవసరం' అని చెబుతూ మరో 8 వారాల సమయం కోరారు. ఈ అభ్యర్థనపై సుప్రీంకోర్టు త్వరలో విచారణ జరుపనుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణలో వివాదాస్పదంగా మారింది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు కానీ సాంకేతికంగా వారు బీఆర్ఎస్ సభ్యులుగానే ఉన్నారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం వారు పార్టీ మారితే స్పీకర్ అనర్హతా వేటు వేయాల్సి ఉంటుంది. అయితే నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలన్నది స్పీకర్ ఇష్టం. గడువు లేదు. దీనిపై సుప్రీంకోర్టు స్పీకర్ కు మూడు నెలల గడువు పెట్టింది. విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. విచారణ నెమ్మదిగా సాగుతోంది. మొదట అందరికీ అంటే ఫిరాయించిన పది మందికి నోటీసులు జారీ చేశారు. వారిలో ఎనిమిది మంది మాత్రమే వివరణ ఇచ్చారు. కడియం శ్రీహరితో పాటు దానం నాగేందర్ ఎలాంటి వివరణలు ఇవ్వలేదు. వారు ఇంకా గడువు కోరుతున్నారు. మరోవైపు మిగతా ఎనిమది మంది మాత్రం తాము పార్టీ మారామని ఎవరు చెప్పారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. సీఎంను మర్యాదపూర్వకంగా కలిశామని తాము పార్టీ మారలేదని చెబుతున్నారు. పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని అంటున్నారు. వారు కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దానం నాగేందర్ మాత్రం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కడియం శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ తరపున ఎంపీగా గెలిచారు. ఈ క్రమంలో అసలు ఉపఎన్నికలు రాకుండా స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సుప్రీంకోర్టు గడువు ఇస్తే ఆ రెండు నెలల తర్వాత అయినా ఏదో ఓ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

# మొంథా తుపాను నష్టం ఐదువేల కోట్లకుపై మాటే

విధంగా టెక్నాలజీని వాడుకున్నట్టు తెలిపారు. తుపాను సమయంలో ఎక్కడ ఎలాంటి పరిస్థితి ఉందో రియల్ టైంలో వివరాలు తెలుసుకొని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని వివరించారు. ఇంత విధ్వంసకర తుపాను రాష్ట్రంలో వచ్చిన ఒక్క రోజులోనే పరిస్థితులను నార్మలైజ్ చేయగలిగామని పేర్కొన్నారు. గతంలో తుపానులు వస్తే వారం పదిరోజుల వరకు పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవి కావని ఈసారి మాత్రం ఒక్క రోజులో మాత్రమే అన్నీ సరి చేశామని వివరించారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సచివాలయ ఉద్యోగి వరకు అంతా బాగా పని చేశారని అందుకే నష్టాన్ని తగ్గించామన్నారు. ఇప్పటి వరకు వచ్చిన అంచనాలు ప్రకారం 5,265.51 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఇంకా ప్రక్రియ జరుగుతోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇలాంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మెకానిజాన్ని సిద్ధం చేశామని అది ఇప్పుడు బాగా ఉపయోగపడిందన్నారు సీఎం. తుపాన్లు రాకుండా అపలేం కానీ సమర్థంగా ఎదుర్కోగలమని నిరూపించామని తెలిపారు. పక్కా ప్లానింగ్‌తో ఉంటే యంత్రాంగానికి సరైన డైరెక్షన్ ఇవ్వగలిగితే ఇలాంటి ఫలితాలు వస్తాయని వెల్లడించారు. ఆర్టీజీఎస్ కేంద్రం ప్రతి గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఏం చేయాలనే చెప్పే స్థాయికి వచ్చామని అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వాడుకున్నామని వివరించారు. ఇలాంటి విపత్కార పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో ఒక మాన్యువల్ తయారు చేశామని వెల్లడించారు. వివిధ మార్గాల్లో వచ్చిన డేటాను ఆధారంగా చేసుకొని ప్రజలను అధికారులను అప్రమత్తం చేసినట్టు సీఎం తెలిపారు. వచ్చే కాలంలో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అమరావతి నుంచే గ్రామాలకు నేరుగా చేర వేసే ప్రక్రియ కూడా వస్తుందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల కార్యకర్తలు, నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారికి భరోసా ఇచ్చారని సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేశారని వెల్లడించారు. అన్ని వ్యవస్థలు ఇంత సమర్థంగా పని చేస్తున్నా కొందరు ఫేక్ మనుషులు ఇంకా బురదజల్లే పని చేస్తున్నారని జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు విమర్శలు చేశారు. అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పుడు కేంద్రానికి నివేదికలు పంపిన తర్వాత ప్రత్యేక చొరవతో నష్టపోయిన రైతులను ఆదుకునే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

# అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రజల గోస తీర్చే ఛాన్స్ జూబ్లీహిల్స్ ఓటర్లకు వచ్చింది

బీఆర్ఎస్ ఎన్నికల వ్యూహరచన చేస్తోంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రోడ్ షోలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. శుక్రవారం నుంచి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో రోడ్ షోలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు.నవంబర్ 9 వరకు రోడ్ షోలు, బైక్ ర్యాలీలు నిర్వహించనున్నారు కేటీఆర్. తొలిరోజు షేక్‌పేట్ రోడ్ షోలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### బీఆర్ఎస్ గెలుపు ఖాయం

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపొందడం ఖాయం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని షేక్‌పేట్‌లో కేటీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు పక్కా. మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే కరెంట్ సమస్య పరిష్కారమైంది అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు నిర్మించాం అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. 'అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. కేసీఆర్ పథకాలను కొనసాగించే తెలివి వీళ్లకు లేదు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.

### లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించాం

హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టించాం, కాంగ్రెస్ వచ్చాక ఒక్క ఇల్లు కట్టారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఇళ్లను కూలగొట్టడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేసింది. పేదల శాపాలు కాంగ్రెస్‌కు ఉరితాడులా చుట్టుకుంటాయి అని హెచ్చరించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నాశనం చేశారు. తెలంగాణ నుంచి పరిశ్రమలు పారిపోతున్నాయి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### 4కోట్ల మంది గోస తీర్చే అవకాశం జూబ్లీహిల్స్ ఓటర్లదే

నాలుగు లక్షల మంది జూబ్లీహిల్స్ ఓటర్లకు 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల గోస తీర్చే అవకాశం మీ చేతికి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి రోత మాటలు, పనికిమాలిన భాష మాట్లాడుతున్నాడు. హామీలపై ప్రజలు నిలదీస్తే వారిని దబాయిస్తూ మీరు నన్ను ఏం చేస్తారు కోసుకు తింటారా, కొడుతారా.? అని హుంకరిస్తున్నరు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇది కుటుంబ పెద్దకు ఉండాల్సిన లక్షణమా.? అని కేటీఆర్ నిలదీశారు. ఎన్నికలు వస్తాయి పోతాయి కానీ 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ఓటర్లకు 4 కోట్ల తెలంగాణ ప్రజల గోస తీర్చే అవకాశం మీ చేతికి వచ్చింది అని చెప్పుకొచ్చారు. మీరు జూబ్లీహిల్స్‌లో గట్టి తీర్పు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ జప్తు చేస్తే ఖచ్చితంగా 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుంది అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన పథకాలన్నీ బ్రహ్మాండంగా ప్రజలకు అందుతాయి. కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతు కావాలి. పెన్షన్లు, తులం బంగారం, స్కూటీలు, 2500 రావాలంటే కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించండి'అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### దోకేబాజ్ కాంగ్రెస్‌కు బుద్ధిచెప్దాం

రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిన దోకేబాజ్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొడుతున్నామా మళ్లీ జూబ్లీహిల్స్, మీ జోష్ ఉత్సాహం చూస్తుంటే గెలుపు పక్కా మెజార్టీ ఏందనేది తేలాలి. మోసం చేసిన దోకేబాజ్ కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం. సరిగ్గా 2014 జూన్ నెలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి కొట్లాడితే రాష్ట్రం వచ్చింది. నాడు ఏ పరిస్థితి ఉండేనో గుర్తుకు తెచ్చుకోవాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.2014లో మనకు రాష్ట్రాన్ని రూ. 85 వేల కోట్ల అప్పుతో అప్పజెప్పారు. నాడు కరెంట్ లేదు.కష్టాలు కన్నీళ్లను తట్టుకుని కేసీఆర్ నిలబడ్డారు. ఎన్ని కష్టాలు, సమస్యలు ఉన్నా వాటిని పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోయారు. పదేండ్లలో ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. 2014లో తలసరి ఆదాయం లక్ష రూపాయాలు ఉండే. కానీ 2023లో ఇండియాలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగి తలసరి ఆదాయాన్ని 3 లక్షల 87 వేల రూపాయాలకు తీసుకెళ్లారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు.

### పసిబిడ్డ నుంచి పండు ముసలి వరకు అందరికీ న్యాయం చేశారు

బీఆర్ఎస్ హయాంలో నాణ్యమైన విద్యుత్‌ను అందజేశాం. గ్రామాల్లో చెరువులు బాగు చేసి, గోదావరి, కృష్ణా నీళ్ల వ్యవసాయానికి అందించారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. 1022 గురుకులాలు స్థాపించారు. పేద విద్యార్థులందరికీ కడుపు నిండా అన్నం పెట్టి చదువు చెప్పించారు. అంతేకాదు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను అమలు చేశారు. పసిబిడ్డ నుంచి పండు ముసలి వరకు అందర్నీ ఆదుకున్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒకరమైన మేలు చేసే ప్రయత్నం చేసిన కేసీఆర్ ఏనాడూ ఎవరికీ అన్యాయం చేయలేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### ఎవరిపాలనలో మంచి జరిగిందో ఆలోచించండి?

పదేండ్ల కేసీఆర్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకోండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎవరి పాలనలో మంచి జరిగిందో ఆలోచించి ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఓటేసేందుకు ఒక్క కారణం కూడా లేదు. ఒక్క ఆడబిడ్డకైనా 2500 అందాయా..? 4 వేల పెన్షన్, తులం బంగారం ఇచ్చారా..? స్కూటీలు ఇచ్చారా..? అని కేటీఆర్ నిలదీశారు. నాణ్యమైన కరెంట్ ఇవ్వడం లేదు. కేసీఆర్ నాడు 20 వేల లీటర్ల మంచినీరు ఉచితంగా ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీటి బిల్లులు వస్తున్నాయి. పేదలకు పథకాలు ఇచ్చే తెలివి లేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి అని కేటీఆర్ విమర్శించారు.కేసీఆర్ మతం పేరు మీద రాజకీయాలు చేయలేదు. కేసీఆర్ బతుకమ్మ చీరలు ఇచ్చారు. రంజాన్ తోఫా ఇచ్చారు. క్రిస్మస్ కానుకలు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ హయాంలో ఇవన్నీ ఏమీ లేవు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఇవన్నీ పరిశీలించి ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# వరద బాధితులకు సీఎం రేవంత్ పరిహారం

సర్వే నిర్వహించారు. హెలికాప్టర్ నుండి నీట మునిగిన పంట పొలాలను వీక్షించారు. అనంతరం హన్మకొండలోని సమ్మయ్య నగర్, పోతన నగర్ లను సందర్శించి వరద బాధితులను పరామర్శించారు. వరద కారణంగా దెబ్బ తిన్న నాలాలను, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. పలువురు రైతులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు.

### అధికారులతో సమీక్ష.. కీలక ఆదేశాలు

అనంతరం హన్మకొండ కలెక్టరేట్ కు చేరుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో బృందాలను పంపి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం ప్రభుత్వ ఆస్తుల నష్టం వివరాలకు సంబంధించి సమగ్ర నివేదికలు కలెక్టర్లు తెప్పించుకోవాలని సూచించారు.

### అధికారులకు సీఎం రేవంత్ స్వీట్ వార్నింగ్

ఈ నష్టం తాలూకు వివరాలను కేంద్రానికి పంపిన సహాయం అడుగుతామని, విధుల నిర్వహణలో, కేంద్రం నుండి నిధులను తెచ్చుకునే క్రమంలో ఏ ఒక్కరు అలసత్వం వహించడానికి వీలులేదన్నారు. అలా అలసత్వం వహించిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానం మారిందన్నారు. వరదల వల్ల ఎక్కడైనా ప్రాణనష్టం జరిగితే 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇస్తామన్నారు.

### పంట నష్టంపై ఎకరానికి 10వేలు

పంట నష్టంపై ఎకరానికి 10వేల రూపాయలు ఇస్తామని తెలిపారు. ఆవులు, గేదలు మృతి చెందితే 50వేల రూపాయలు, గొర్రెలు, మేకలు మృతి చెందితే 5000 రూపాయల పరిహారం అందిస్తామన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు ఇచ్చే చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇటువంటి ఘటన చోటు చేసుకోకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రతిపాదనలు చేయాలన్నారు. ఇసుక మేటలు వేసిన పొలాలలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేయాలన్నారు.

### ఇల్లు డ్యామేజ్ అయితే 15 వేలు

ఇండ్లు డ్యామేజ్ అయిన వాళ్ళకు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. చెరువుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో పై లెక్కలు పక్కాగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### నాలాల కబ్జాలపై ఉక్కుపాదం మోపాలి

నాలాల కబ్జా పైన ఉక్కుపాదం మోపాలని, ఎవరున్నా ఆక్రమణల పైన వెనక్కు తగ్గేది లేదన్నారు. ఒక్కరి కారణంగా వందల మంది జీవితం ఆగం కావద్దని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ పైన ప్రత్యేక ప్రణాళిక ఉండాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తో అధికారులు ముందుకు రావాలని అన్నారు.

# తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

ఆయనకు ఇస్తారనే ఆసక్తి నెలకొంది. అయితే మైనార్టీ సంక్షేమ శాఖ లేదా క్రీడా శాఖ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. 1963 ఫిబ్రవరి 8న అజారుద్దీన్ హైదరాబాద్‌లో జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య, నిజాం కాలేజీలో బీకాం పూర్తి చేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టి ప్రత్యేకమైన స్టైల్‌తో గుర్తింపు తెచ్చారు. అరంగేట్రం చేసిన తొలి మూడు టెస్టుల్లోనే సెంచరీలతో అప్పట్లో రికార్డుల మోత మోగించారు. అరంగేట్రం చేసిన ఐదేళ్లకే టెస్టు కెప్టెన్ అయ్యారు. 16 ఏళ్లపాటు క్రికెట్ ఆడిన అజారుద్దీన్ అద్భుతమైన విజయాలు సొంతం చేసుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరిన అజారుద్దీన్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత తెలంగాణలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ మధ్య ఆయన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా మండలికి పంపించింది. ఇప్పుడు మంత్రి పదవితో గుర్తింపు తీసుకొచ్చింది.

# విద్యార్థులకు రూ.1000, కూలీలకు రూ.600

వినియోగించుకోవడం. ఎన్నికల ప్రచారానికి వెళ్లే నాయకుల వెంట పెద్ద సంఖ్యలో జనాలు ఉండేలా పార్టీలు శ్రద్ధ పెడుతున్నాయి. అలానే పార్టీలు జెండాలు మోయడం కోసం, పోస్టర్లు అంటించే పనికి కూడా జనాలు అవసరం. వీటన్నింటి కోసం పార్టీలు దినసరి కూలీలను వినియోగించుకుంటున్నాయి. పైగా వారికి కూలీ డబ్బుతోపాటు భోజనం కూడా పెడుతుండటంతో చాలా మంది కూలీలు అడ్డాల దగ్గరకు వెళ్లకుండా నేరుగా పార్టీ కార్యాలయాలకే వెళ్లిపోతున్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలోప్రతి రోజు రెండు పూటలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం ప్రచారానికి వచ్చిన వారికి రూ.400 నుంచి రూ.600 వరకు ఇస్తున్నారు. అలానే ఒక పూట ప్రచారంలో పాల్గొంటే రూ.200-రూ.300 వరకు కూలీ ఇస్తున్నారు. ఓ పార్టీ అభ్యర్థి అయితే ఏకంగా రోజుకు రూ.800 కూడా ఇస్తున్నట్టు తెలిసింది. అభ్యర్థి, పార్టీ నేతలు ప్రచార సమయంలో తమ వెంట 100 మందికి తగ్గకుండా జనం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. కష్టపడి పని చేసే అవసరం లేకుండా ఇటు డబ్బుకి డబ్బు, అటు కడుపు నిండా భోజనం లభిస్తుండడంతో కూలీలూ ప్రచార పనికే మొగ్గు చూపుతున్నారు. దినసరి కూలీలను మాత్రమే కాక, విద్యార్థులను కూడా ప్రచార కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులనుకు పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ లిస్ట్ ఇచ్చి ఇంటింటికి పంపి, పరిశీలన చేసే పనిని అప్పగిస్తున్నాయి పార్టీలు. దీనిలో భాగంగా విద్యార్థులు తమకు కేటాయించిన బూత్‌లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి అక్కడ ఓటర్ ఉన్నాడా లేదా అని చెక్ చేసి వారి పేరుపై టిక్ చేసుకుంటున్నారు. అలానే మొబైల్ నంబర్ కూడా తీసుకుంటున్నారు. ఇందుకు గాను విద్యార్థులకు రోజుకు రూ.1000 చొప్పున పార్టీలు చెల్లిస్తున్నాయి.

## రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే

దుబ్బాక, : భారతదేశ ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన 150వ జయంతిని పురస్కరించుకుని పటాన్ చెరు నియోజకవర్గంలోని మైత్రీ మైదానంలో పోలీసులు రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు మైత్రీ మైదానం నుంచి సుల్తాన్ పూర్ మెడికల్ డివైజ్ పార్క్ వరకు 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం అనేక దేశీయ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి పటేల్ అని కొనియాడారు.

# తుఫాను బాధితులకు ఉదారంగా సాయం అందాలి

నిర్దేశం చేశారు.కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. అంతటా ఉపసమన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలిచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలని పవన్ సూచించారు. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలి. తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించండి. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, పాక్షికంగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశాం. ఇది సముద్రపు కోతను నిలువరించగలిగింది. మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుంది. తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలని ఆదేశించారు.పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సమీక్షించారు. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్టు సమాచారం వచ్చింది. పిఠాపురం పట్టణం పరిధిలోని కరివేపాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్టు తెలిసింది. ఆ నీటిని తక్షణం బయటికి పంపే ప్రయత్నం చేయాలి. ఏలేరు కాలువ గొర్రెకండె గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్టు తెలిసింది. ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్లు పటిష్టపరచాలన్నారు.

# '2-కే రన్'.. జాతీయ సమైక్యతకు నిదర్శనం

గజ్వేల్, : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పోలీసుల ఆధ్వర్యంలో '2కే రన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వెల్దుర్తి ఎస్సై రాజు ఆధ్వర్యంలో వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ మందిరం నుంచి వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఆవరణ వరకు కొనసాగిన ఈ రన్‌లో సుమారు 100 మంది యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ.. '2-కే రన్' జాతీయ సమైక్యతకు నిదర్శనం అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన కృషి ఫలితంగా జాగిర్దారు వ్యవస్థలో ఉన్న రాజ్యాలన్నీ భారతదేశంలో అంతర్భాగమయ్యాయని తెలిపారు. ప్రతిరోజూ యువకులు రన్నింగ్ చేయాలని సూచించారు. కిలోమీటరు వరకు కొనసాగిన ఈ రన్‌లో విజేతలుగా నిలిచిన యువకులకు ఉన్నత పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు.

# నవతరం ఆలోచిస్తోంది!

గద్వాల, : వాతావరణ కాలుష్యం తద్వారా తలెత్తే విపరిణామాలు తదితరాలపై నవతరం ఆలోచించడం మొదలుపెట్టింది. వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉంటున్నారు. పునర్వినియోగం, బయోడీగ్రేడబుల్, వాహనాల్లో ఎలక్ట్రిక్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. టెక్‌సై రీసెర్చ్ నివేదిక ప్రకారం వీరిలో చైతన్యం పెరుగుతుండటం మంచి పరిణామమే. అయితే ఇది చాలదు. చైతన్యం స్థాయి చాలా పెరగాల్సి ఉంది.

# రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే శ్రీధర్...

**నష్ట పోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలి**

**సర్కారు వైఫల్యం కారణంగానే రైతులకు తీవ్ర నష్టం**

**తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) భారీ వర్షాలు వరదలతో ఈ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలను మంథని ఎమ్మెల్యే శ్రీధర్ పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధ్వజమెత్తారు. మంథని పట్టణంలో స్వర్గీయ గిట్ల జనార్దన్ రెడ్డి స్మారక వ్యవసాయ మార్కెట్ కమిటి లో దాదాపు 15 రోజుల క్రితం రైతులు ధాన్యాన్ని విక్రయం తీసుకు వచ్చినప్పటికీ కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం చేయక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక ఏఎంసీ మార్కెట్ యార్డులో తడిచిన వరి ధాన్యాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల కష్టాలపై కనీస అవగాహన లేని వ్యక్తులకు ఓటు ద్వారా మనం అధికారం కట్టబెడితే ఇలాంటి నష్టాలనే చూడాల్సిన పరిస్థితులుంటాయి. మంథని నియోజకవర్గ ప్రజల ఓట్ల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకున్న ఎమ్మెల్యే మంత్రిగా అధికారాన్ని అనుభవిస్తూ తను, తన కుటుంబ సభ్యుల లాభం కోసమే పని చేస్తున్నాడే తప్ప ఏనాడు ఈ ప్రాంత ప్రజల కష్టాలపై ఆలోచన చేసిన పాపాన పోలేదని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మంథని ఎమ్మెల్యేకు మాత్రమే వర్థిస్తుందన్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం మంథని ఏఎంసీ మార్కెట్ యార్డేనన్నారు. రైతులు ఇక్కడ వరి ధాన్యం పోసి 15 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదన్నారు. కనీసం రైతులకు వరి ధాన్యం తడవకుండా ఉండేలా టార్పాలిన్లు కూడ అందించక పోవడం బాధకరమన్నారు. కొంత మంది రైతులకు చిరిగి పోయి, చిల్లులున్న టార్పాలిన్లు అందించారని ఇది వరకు సమంజసమని ప్రశ్నించారు. ఏఎంసీ మార్కెట్ యార్డులో దాదాపు నెల రోజుల క్రితం పాడి డ్రైయర్ మిషన్ తీసుకు వచ్చి ఇంకా వినియోగం లోకి తేలేదు అంటే వీళ్లకు రైతులపై ఎంత చిత్తశుద్ధి ఉందో అనే విషయం స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. ఇప్పటికైనా పాలకవర్గం సభ్యులు, అధికారులు స్పందించి వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, తడిచిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో తాము తీవ్ర ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు కూడ వెనుకాడబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏ గోలపు శంకర్ గౌడ్, కన్నవేన శ్రీనివాస్ ,పిల్లి సత్తయ్య, పుప్పాల తిరుపతి, ఆరెపల్లి కుమార్, బుర్ర రాజు గౌడ్, ఇర్ఫాన్, ఆసిఫ్, శంకర్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి మరణం పై అనుమానం..!!

**- పోలీసులను ఆశ్రయించిన మృతుడి తండ్రి జాటోత్ నాగులు..**




జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 31: జూలూరుపాడు మండలపరిధిలోని సాయిరాంతండాకు చెందిన జాటోత్ రమేష్ తండ్రి పేరు నాగులు, 38 సంవత్సరాలు అను అతను గత కొన్ని రోజులుగా గొంతు నొప్పితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు అతడిని స్థానిక ఆసుపత్రిలో చూపించిన తగ్గకపోయేసరికి, ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించగా అక్కడి వైద్యులు పరీక్షలు చేసి, శరీరంలో ఏదో పురుగుల మందు వెళ్లి ఉంటుందని, కొన్ని శరీర అవయవాలు పాడయినాయని, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించగా, వైద్యుల సలహా మేరకు రమేష్ ను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ కి తీసుకుని వెళ్లి చికిత్స చేయిస్తుండగా ,చికిత్స పొందుతూ ఆసుపత్రి నందు తేదీ 29.10.2025న అర్ధరాత్రి 12 గంటల సమయంలో మృతి చెందినాడని, తన కుమారుడి మరణము పై తనకు అనుమానంగా ఉన్నదని, విచారణ చేసి న్యాయం చేయవలెనన్న మృతుడి తండ్రి జాటోత్ నాగులు ఫిర్యాదు పై జూలూరుపాడు హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

# రాజన్న ఆలయంలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

**- భక్తురాలి హ్యాండ్‌బ్యాగ్‌ను తిరిగి అందజేసిన ఉద్యోగి : ఏరెడ్డి బాల్‌రెడ్డి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఏరెడ్డి బాల్‌రెడ్డి నిజాయితీతో అందరి ప్రశంసలు పొందాడు. ఆలయ లడ్డూ కౌంటర్‌లో పని చేస్తున్న ఆయన, దర్శనార్థిగా వచ్చిన కంది కట్కూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ మరిచిపోయిన హ్యాండ్‌బ్యాగ్‌ను గుర్తించి, భద్రంగా భక్తురాలికి అందజేశాడు. తన వస్తువులు సురక్షితంగా తిరిగి పొందిన భక్తురాలు బాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. రాజన్న ఆలయ సిబ్బందిలో ఇలాంటి నిజాయితీ ఉన్న ఉద్యోగులు ఉండటం ఆలయానికి గర్వకారణమని భక్తులు అభిప్రాయపడ్డారు.

# జీవకోటి హితంగా సత్య సందేశాన్ని అందించే మాసమే "కార్తీకమాసం"

**న కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్**
**న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్**

చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమనే పేరు వచ్చింది. కార్తీక మాసానికి సమానమైన మాసం మహావిష్ణుదేవునికి సమానమైన దేవుడు, వేదాలకు సమానమైన శాస్త్రాలు, గంగ కంటే పుణ్యప్రథమైన తీర్థాలు లేవన్నది పురాణ వచనం. కార్తీక మాసం ఎంతో పవిత్రమైందే కాక మహిమాన్వితమైంది. శివ కేశవులకి ప్రీతికరమైన ఈ మాసంలో శివాలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా నిర్వహిస్తుంటారు. ఈ విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడని భక్తుల విశ్వాసం. అందుకె ఆ స్వామికి అశుతోషుడు అన్న పేరు వచ్చింది. "అభిషేక ప్రియః శివః" అంటే శివునికి అలంకారాలతో రాజోపచారములతో, నైవేద్యాలతో పనిలేదు. మనస్సునిండుగా భక్తితో శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శు భాలను కలగచేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసిన వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని శ్రీవృక్ష పత్రములతో (బిల్వదళాలు) పూజించిన స్వర్గమున లక్ష సంవత్సరములు జీవించును. ప్రదోష కాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తు ఎడమ భాగాన పార్వతి, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయం ఈ ప్రదోష కాలంగా చెప్పబడింది. ప్రదోష కాలంలో శివారాధన, శివ దర్శనం చేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రులవుతారని విశ్వాసం. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. అష్టోత్తర లింగార్చన, మహా లింగార్చన, సహస్ర లింగార్చన ఉత్తమోత్తమమైన అర్చన. ఈ మాసంలో ఈ అర్చనలు చేస్తే సంవత్సర మొత్తం చేసిన ఫలాన్నిస్తాయి. తులసి దళాలతో శ్రీ మహావిష్ణుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం అని శాస్త్ర వచనం. ఈ మాసంలో మహవిష్ణు దేవుడు దామోదర నామంతో పిలవబడతాడు. కార్తీక దామోదర ప్రీత్యర్థం అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరి పూజ పుణ్యప్రదం. సత్యనారాయణ వ్రతం, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈ మాసం ఉత్కృష్టమైంది. కార్తిక మాసంలో ఏమంత్ర దీక్ష తీసుకున్నాను మంచి ఫలితాలను ఇస్తుందని శాస్త్ర వచనం. ఈ మాసంలో కార్తీక పురాణం రోజుకో అధ్యాయం పారాయణ చేయడం శుభకరం. ఈ మాసం మొదటి నుండి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీక నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది. నదీ జలాలు కొండలలోను, కోనలలోను, చెట్టు పుట్టలను తాకుతు ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. మాసమంతా స్నాన విధిని పాటించలేని వారు పుణ్య తిథులలోనైనా స్నానం ఆచరించాలి. కార్తీక మాసం మొదలు నుండే ఆకాశదీపం ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమందు, పూజా మందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయాలలో దీపారాధన, ఇహ, పర సౌఖ్యాలను కలగచేస్తుంది. ఈ మాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీప దానమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఈ మాసంలో ఏకాదశి ,(ఉత్థానైకాదశి) కార్తీక శుద్ధ ద్వాదశి, కార్తీక పౌర్ణమి లాంటి రోజులు ప్రశస్తమైనవి.

## నదిస్నానం - కార్తీక సోమవారం విశిష్టత

కార్తీక మాసం ప్రారంభమవడంతో ఆలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగు తున్నాయి. శివుడు, మహవిష్ణుమూర్తి ఇద్దరిని ఆరాధించే పవిత్రమైన మాసం. అయితే ఈ కార్తీక మాసం అంతా విశిష్టమైనదే అయినను కార్తీక సోమ వారాలకు ఉండే ప్రత్యేకతే వేరు. ఈ కార్తీక సోమవారం రోజు తెల్లవారుజామునే నిద్రలేచి నదిస్నానం చేసి దీపాలు వెలగిస్తారు. నిత్య పూజాధికాల తర్వాత కార్తీక పురాణం పఠిస్తారు. అలాగే కార్తీక సోమవారం రోజు నదీస్నానం చేయడం, దీప దానం ఆచరించడం విశేషమైన ఫలితాలను కలిగిస్తుందని పండితుల వచనం. మహిళలు భక్తి శ్రద్ధలతో శివుడిని పూజిస్తే మాంగల్య భాగ్యం కలుగుతుందట. అలాగే శివుడిని బిల్వ దళాలతో పూజించడం వల్ల మనోభీష్టం నెరవేరుతుందని విశ్వాసం. ఈ రోజున హర హర మహాదేవ, శంభో శంకర అంటు పరమేశ్వరుడి నామస్మరణ చేస్తు భక్తులు శివాలయాలను సందర్శిస్తారు. ఇక సోమవారం చంద్రుడికి సంబంధించింది కాబట్టి చంద్రుడిని పూజించడం వల్ల మనశ్శాంతి లభిస్తుంది.

## కార్తీక పురాణం

కార్తీకమాసం వ్రతంలో అతి ముఖ్యమైన అంశం కార్తీక పురాణం వినడం లేదా చదవడం. కార్తీక మాసంలో కార్తీక పురాణం పఠించడం చాలా శుభప్రదం. కార్తీక పురాణంలో రోజుకు ఒక అధ్యాయం పఠించడం లేదా వినడం అత్యంత పుణ్య ప్రథమైనది. కార్తీక పురాణాన్ని భక్తి శ్రద్ధలతో పఠించిన వారికి లేదా విన్న వారికి చార్‌ధామ్ దేవాలయాలను సందర్శించిన ఫలితం లభిస్తుందని పురాణాల వచనం. కార్తీక మాసం మొదలైంది అంటే చాలు ఎక్కడ చూసినా కూడా దానధర్మాలు ప్రత్యేక పూజలు పరిహారాలు పాటిస్తూనే ఉంటారు. మరి ముఖ్యంగా శివకేశవుల ఆలయాలు దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతాయి. కార్తీకమాసంలో చేసే పూజలు పరిహారాలు ప్రత్యేక ఫలితాలను అందిస్తాయని నమ్మకం. కాగా పవిత్రమైన కార్తీకమాసంలో తులసి, ఉసిరికోట ముందు దీపం వెలిగిస్తే సకల దోషాలు తొలగితాయని ప్రగాఢ విశ్వాసం.

## ఉసిరి చెట్టును పూజించడం

ఈ మాసంలో ఉసిరిచెట్టును పూజించటం వలన చలికాలంలో వచ్చే అనారోగ్య సమస్యలు దరిచేరవని చెబుతున్నారు. కార్తీక పౌర్ణమి రోజున ఉసిరికాయలతో దీపాలు వెలిగించాలని చెబుతున్నారు. కాగా ఉసిరి చెట్టు పూజ సాధారణంగా అమావాస్య, పూర్ణిమ, ఇతర ముఖ్యమైన పండుగలు, పర్వ దినాలలో నిర్వహిస్తారు. పూజ సమయంలో, చెట్టు వద్ద ఒక చిన్న, లోతులేని గొయ్యి తవ్వి, దానిలో ప్రమిదను ఉంచి దీపాన్ని వెలిగిస్తారు. చెట్టుకు పూలు, పండ్లు, ఇతర పూజా ద్రవ్యాలను సమర్పిస్తారు.
ఉసిరి చెట్టను విష్ణువుకు ప్రతి రూపంగా పరిగణిస్తారు. అందువల్ల ఉసిరి చెట్టును పూజించడం ద్వారా విష్ణుమూర్తి అనుగ్రహాన్ని పొందవచ్చు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టును, తులసి చెట్టును నాటడం వల్ల శ్రేయస్సు, సంతోషం కలుగుతాయట. అందువల్ల ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ వంటి పర్వదినాలలో ఆలయాలలో ఉసిరి, తులసి మొక్కలను కూడా భక్తులకు ప్రసాదంగా పంచుతారు దీంతోవిశేష ఫలితాలు కలుగుతాయని చెబుతున్నారు. అలాగే కార్తీక మాసంలో శివుడి ముందు ఉసిరి దీపాలు వెలిగిస్తే సకల సౌక్యాలు సిద్ధిస్తాయని ప్రతితి. కార్తీక మాసంలో భక్తులు శివ క్షేత్రాలకు, వైష్ణవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహిస్తారు. అంతేకాదు కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు, తులసి చెట్టు కూడా పూజలు నిర్వహిస్తారు. ఉసిరి చెట్టు విష్ణు స్వరూపంగా భక్తులు భావిస్తారు. తులసి చెట్టుకు పూజలు చేయడం వల్ల అనేక ఫలితాలి సిద్ధిస్తాయి.

## తులసి పూజ చేస్తే సకల దేవతలను పూజించినట్లే

కార్తీకమాసంలో మహాలక్ష్మీ స్వరూపమైన తులసి చెట్టును పూజిస్తారు. ఉసిరి చెట్టును నారాయణుడిగా, తులసి చెట్టును లక్ష్మీదేవిగా భావించి పూజలు నిర్వహిస్తారు. ఈ మాసం విష్ణువుకి



అత్యంత ఇష్టమైన మాసం కావడంతో, ఈ మాసంలో విష్ణువును, లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడం కోసం పూజలు నిర్వహిస్తారు. తులసి మొక్క మూలంలో సర్వ తీర్థాలు, మధ్యభాగంలో సమస్త దేవతలు, తులసి మొక్క పైభాగంలో సర్వ వేదాలతో కొలువై ఉన్న లక్ష్మీదేవి ఉంటారు. అందుకే కార్తీక మాసంలో తులసి పూజ చేస్తే సకల దేవతలను పూజించిన ఫలితం దక్కుతుంది.

## లక్ష్మీదేవి ప్రతిరూపమే తులసి

ముఖ్యంగా కార్తీక మాసంలో క్షీరాబ్ది ద్వాదశి నాడు తులసి పూజ చేస్తే ఐశ్వర్యవంతులు అవుతారని, ఎన్నో శుభ ఫలితాలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు. మన ప్రాచీన కాలం నుండి హిందువులు తులసి మొక్కలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. రోజు తులసి మాతను పూజించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ముఖ్యంగా వైష్ణవ సాంప్రదాయంలో తులసికి ఎంతో భక్తితో పూజలు చేస్తారని చెబుతారు. కార్తీక మాసంలో ఉదయాన్నే లేచి స్నానమాచరించి భూమిపై లక్ష్మీదేవి ప్రతిరూపమైన తులసిని పూజిస్తే పసుపు, కుంకుమలు కూడా పది కాలాల పాటు ఉంటాయని నమ్ముతారు.

## తులసి పూజతో వైకుంఠానికి ప్రాప్తి

తులసిని సర్వరోగ నివారిణిగా, తులసి తీర్థాన్ని సర్వపాప హారిణి గా భావిస్తారు. కార్తీకమాసంలో తులసిని పూజించడం వల్ల మోక్ష సిద్ధి కలుగుతుందని, వైకుంఠానికి నేరుగా చేరే అవకాశం దొరుకుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. నిత్యం తులసి మొక్కను పూజించే ఇంట్లో వాస్తు దోషాలు ఉంటే తొలగిపోతాయని, తులసిని పూజించిన వారికి మానసిక ప్రశాంతత కలుగుతుందని చెబుతారు. తులసి మొక్క ఇంట్లో ఉన్నవారు అనారోగ్యాల బారిన నుండి రక్షించబడతారని పండితులు చెబుతున్నారు.



**రవికుమార్ సంతోజా**
**బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)**

# ప్రేమ వివాహం..పోలీస్ స్టేషన్లో వివాదం..!!

**- యువతి బంధువులు 14 మందిపై కేసు నమోదు..**

**- వీడియోల ఆధారంగా మరికొందరిని గుర్తించి కేసు నమోదు..**




జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 31: జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేయడానికి ప్రయత్నించిన,14 మంది పై కేసు నమోదైన ఘటన జూలూరుపాడులో జరిగింది. వివరాల్లోకి వెళితే అన్నారు పాడు గ్రామానికి చెందిన మేజర్ జూలూరుపాడు గ్రామానికి చెందిన ఓ మేజర్ యువకుడు అన్నారప్పాడు గ్రామానికి చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. సదరు నవ దంపతులు తాము మేజర్లు అయినందున తమకు రక్షణ కల్పించవలసిందిగా జూలూరుపాడు పోలీసు వారిని ఆశ్రయించినారు. సదరు నవ దంపతులు పోలీస్ స్టేషన్లో ఉన్నారనే విషయాన్ని తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు సుమారు 100 మంది తమ గ్రామానికి చెందిన వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి తమ కుమార్తెను తమకు అప్పగించాలని, లేనియెడల ఒప్పుకునేది లేదని తెలపగా. ఎస్సై ఇరు వర్గాల వారిని కూర్చోబెట్టి కౌన్సిలింగ్ చేసి, సదరు యువతి యొక్క అభిప్రాయం అందరి సమక్షంలో తెలుసుకొనగా, తాను మేజర్ అని, ప్రేమించిన వ్యక్తితోనే జీవిస్తానని ఖరాకండిగా చెప్పింది. ఈ మాటలు విన్న యువతి తరపు బంధువులు, ఆవేశంతో ఊగిపోయి, నానా హంగామా చేస్తూ పోలీస్ స్టేషన్లో ఉన్న ఫర్నిచర్ ను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించినారు. ఇట్టి ఘటనలో 14 మంది వ్యక్తులపై కేసు నమోదు అయింది. వీడియోల ఆధారంగా మరికొంత మందిని కూడా గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాదావత్ రవి తెలియజేసినారు.

# కోడి పిల్లలు పంపిణీ చేసిన ఎంపీడీఓ..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 31: మండలంలో జరుగుతున్న మహిళా శక్తి కార్యక్రమాలు అమల్లో భాగంగా చేపడుతున్న పెరటి కోళ్ల పెంపకం ద్వారా సుమారు 80 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 15 కోడి పిల్లలు చొప్పున 1200 కోడి పిల్లలను ఎంపీడీవో పురేటి అశోక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా డ్వాక్రా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలంతా నాటు కోళ్లు పెంపకం చేపట్టి బాయిలర్ కోళ్ల చికెన్ వాడకం తగ్గించి పౌష్టికాహారం కొరకు నాటు కోళ్లు మాత్రమే తినాలని ఎంపీడీవో కోరారు నాటు కోళ్ల పెంపకం ద్వారా చికెన్ తో పాటు గుడ్లు మరియు కోళ్లను పెంచి అమ్మటం వల్ల అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని తిరిగి చెల్లింపులు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపిఎం బోయినపల్లి రామకృష్ణ మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు అరుణ సారిక శిరీష సీసీలు మధుసూదన్ రావు నాగేశ్వరరావు రామారావు నరసింహారావులు పాల్గొన్నారు

# ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాలు

తాండూరు, : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ ఉత్సవాలను తాండూరు మండలం కరణ్‌కోట సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీసీఐ ఉద్యోగ సంఘాల ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా కార్మికుల హక్కులను సాధించిన ఘనత ఏఐటీయూసీకి దక్కిందన్నారు. కార్మికుల వేతన చెల్లింపులు, పదోన్నతి సమస్యలను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. కర్మాగారాన్ని పరిరక్షిస్తూ డిమాండ్లను సాధించుకోవాలని వంశీకృష్ణ ఆకాంక్షించారు.

# ఆస్తి తగాదమే మృతికి కారణమా..?

**వీర లక్ష్మి మృతి పై పలు అనుమానాలు..?**

**మృతి పై విచారణ సరిగ్గా జరిగిందా..? లేదా?**

**కని పెంచిన పేగు బంధం కన్నీరు పెడుతుంది ?**

**పలు కోణాల్లో స్థానికంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి?**

**కన్నతల్లి పై కన్న బిడ్డలే కర్కశం చూపించారా?**

**డబ్బులు తీసుకొని ఈ కేసును నీరు కార్చారా?**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలో ఆస్తి తగదమే సిరిపురం వీర లక్ష్మి మృతికి కారణమా..? అనేది సందేహాలు స్థానిక ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తుంది. వీర లక్ష్మి మృతి పట్ల స్థానిక ప్రజల హృదయాలను కలచి వేసింది. నడవలేని స్థితిలో అనారోగ్యంతో బాధపడుతున్న వృద్దు రాలు పెట్రోల్ చేతికి ఎలా వచ్చింది..? ఎవరు ఇచ్చారు..? లేక ఆస్తి కోరకు కుటుంబ సభ్యులే హత్యా చేసి ఆత్మ హత్యా గా చిత్రీకరించే ప్రయత్నం చేశారా..? అనే కోణాల్లో స్థానికంగా ప్రజల నుండి పలు అనుమానాలకు తావిస్తుంది.ఎక్కడో ఒక్క చోట ఆస్తి కోరకు డబ్బు కొరకు ఈ రోజుల్లో ఎంత గోరానికైన దిగజారుతుండడం చూస్తూ ఉన్నాము. కానీ కన్న పేగు బంధన్నీ ఆస్తి కోరకు చంపడానికైనా వెనకడడం లేదు. దీంతో కన్నీరు పెడుతుంది కన్న పేగు బంధం. మానవత్వ కోణంలో ఆలోచిస్తే వృద్ధురాలి మృతి పై స్థానికంగా ప్రజలు ప్రజా సంఘాల నుండి అనే కోణాల్లో పలు అనుమానాలు కలిగిస్తున్నాయి. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెపుతున్న పోలీసు అధికారులు. ఏ కోణంలో విచారణ చేయలేదా..? వారికి ఈ మృతి పై అనుమానం కలగలేదా...? అనే సందేహం స్థానిక ప్రజల్లో కలుగుతుంది. ఈ రోజుల్లో దేన్నైనా శాసించేది డబ్బు, అధికారం, పలుకుబడే. ఇది ఉన్నంత వరకు కొన్ని చోట్ల న్యాయం, అన్యాయంగా, అన్యాయం న్యాయంగా చిత్రీకరిస్తున్నారు. వీర లక్ష్మి మృతి పై కొన్ని హృదయాలు బాధపడుతుంటే మరి కొన్ని వెక్కిరిస్తున్నాయి. తల్లి దండ్రులను ఆస్తి కోరకు చంపడానికైనా వెనకడడం లేదు కొన్ని చోట్ల. తప్పు చేసిన ఏ ఒక్కరిని కూడా కర్మ సిద్ధం వదిలి పెట్టాది అనేది ఎప్పటికీ నిజం అనేదే గుర్తు పెట్టుకోవాలి.

## మనసులో తలుచుకున్న పెద్దమ్మ తల్లికి గుడి నిర్మాణం పూర్తి చేసిన ముదిరాజ్ ముద్దుబిడ్డలు

**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామంలో పెద్దమ్మ తల్లి





మందిర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించిన దుబ్బాక ముదిరాజ్ బిడ్డలు అనంతరం కార్యక్రమాలు అఖండ దీపారాధన, ధ్వజారోహణ, మహా గణపతి పూజ, పుణ్యా వచనం, రక్షబంధన్, రిత్విక్ వరణం, యాగశాల ప్రవేశం, మండపం యోగిని వాస్తు క్షేత్రపాలక సర్వ భద్ర మండల పూజ అగ్ని ప్రతిష్ట, మహాగణపతి, హెూమం, నైవేద్యం, హారతి తీర్థ ప్రసాద విచారణ రాత్రి భోజన కార్యక్రమలు జరిగినవి ఉదయం 4:25 నిమిషాలకు స్థిర విగ్రహ ప్రతిష్ట, రుత్విక్ బలి పూర్ణాహుతి శిఖర ప్రతిష్ట ద్వజ కుంబాభిషేకం శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణం బోనాలు తీయబడును తర్వాత మహా అన్నప్రసాదం కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో దుబ్బాక పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ అధ్యక్షుడు కర్రోళ్ల శ్రీనివాస్, భూమాజీ గారి చతుర్వేదం, మోచే శ్రీనివాస్, చంద్రంపల్లి గంగబాబు, మంద గంగయ్య, ఎం లక్ష్మీనారాయణ, కాలగడ్డ బుచ్చన్న, సిహెచ్ శ్రీనివాస్, అంకం సంతోష్, పెద్ద గంగ బాబు, ఎం గంగాధర్, టి మురళి, బి మైపాల్, టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) శుక్రవారం శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం డి డబ్ల్యు హేమ భార్గవి మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా డబ్ల్యూ డి సి డబ్ల్యూ , ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధర్పల్లి పోలీస్ ల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషి 150 వ జయంతి వేడుకలు

**- ఒకే మతం, ఒకే చట్టం మనమంతా భారతీయులం అనే నినాదాలతో హోరెత్తిన ధర్పల్లి యూనిటీ ర్యాలీ**





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అంతా ఏకమై యూనిటీ రన్ ను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి పలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మనమంతా ఒక్కటే, అనే నినాదాలతో గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి ఐ బి. బిక్షపతి, మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ నాయకుడిగా స్వాతంత్ర్య అనంతరం భారతదేశా సంస్థానాలన్నీ ఏకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875, అక్టోబర్ 31న జన్మించారని స్వాతంత్ర అనంతరం 562 కంటే ఎక్కువ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా వ్యవహరించారని అన్నారు. భారతదేశంలో నివసించే ముస్లింలు విదేశీయులు కారని వారు మన సమాజం నుంచి వచ్చిన వారేనని ఐక్యత లేని మానవ శక్తి బలం కాదని ఐక్యత గురించి ఐక్యతతో సాధించే విజయాలను జయించడంలో మనుషులందరిని ఏకం చేశారానీ యువకులందరూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని ఎన్నో విజయాలను సాధించాలని అన్నారు. ఎస్సై కళ్యాణి మాట్లాడుతూ ఇంతటి మహెూన్నతమైన వ్యక్తిని సమైక్యత శిల్పి అని అంటారని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వతంత్ర భారతదేశనికి తొలి హెూం మంత్రిగా ఉప ప్రధానిగా పని చేశారని అన్నారు. భారతదేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంకల్పబలం ఉన్న వ్యక్తిగా ఆయన చేసిన సేవలకు గాను భారత దేశ ఉక్కు మనిషిగా ప్రఖ్యాతి చెందారనీ అన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడి జయంతి వేడుకను భారతదేశం అంతా ఒక్కటై ఏకీకృతంగా రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరున యూనిటీ రన్ ప్రతి సంవత్సరం ఉత్సాహభరితంగా జరుపుకోవడం దేశ ఖ్యాతిని ఔన్నత్యాన్ని గౌరవించుకోవడంగా భావిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు,రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ కర్కా గంగారెడ్డి, బి ఆర్ స్ రాజ్ పాల్, బిజెపి మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్, బిజెపి మాజీ అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, కాంగ్రెస్ లీడర్ జెసిపి శ్రీనివాస్, దుబ్బాక నరేష్ గౌడ్, పోతన్న , పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు ధర్పల్లి మండల ప్రజలు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్బంగా యూనిట్ రన్ పాదయాత్ర నిర్వహించిన

**భారత జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మెదక్ వెల్కం బోర్డు నుండి రాందాస్ చౌరస్తా వరకు యూనిటీ రన్ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశంలో చరిత్ర గల గొప్ప వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వాళ్లను ఈ యొక్క ప్రజలకు ప్రపంచానికి తెలియజేయాలని ఒక గొప్ప ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రపంచానికి ధీటుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమాలలో కొన్ని మా వంతుగా మాకు పార్టీ కొన్ని కార్యక్రమాలు చెప్పడం జరిగింది. ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతినీ పురస్కరించుకొని మెదక్ పట్టణంలో వారికి ఘన నివాళులు అర్పిస్తూ వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకపోతు వారి ఆశయాలను కొనసాగించాలని కోరుకుంటూ గత తెలంగాణలో 13 నెలల తరువాత మనకు స్వతంత్రం వచ్చింది. అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలోను తీసుకొచ్చి ప్రజా కార్ల పైన యుద్ధం ప్రకటించి వారిని తెలంగాణ నుంచి తరిమి కొట్టి నిజమైన స్వతంత్రాన్ని 13 నెల తరువాత రావడం జరిగింది. భారత ప్రధానమంత్రి ఉక్కుమనిషి గురించి ప్రజలకు తెలియాలని ఈ కార్యక్రమం జరుపుకోవడంజరుగుతుంది.అందుకు గాను వారి విగ్రహాని నిర్మించుకోవడం మనకు సుస్థిదహకం అని చెప్పడం జరిగింది %శ్రీ%. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు సుభాస్ గౌడ్ జనగామ ప్రబారి నందా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ రాజేందర్, బాదే బాలరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి %మీచీ% రెడ్డి విజయ్ కుమార్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సతీష్ జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, లోకేష్ , ముక్క సుధాకర్, వేణు మెదక్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంగీత బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి కంచం కుమార్ మండల అధ్యక్షులు బెండే వీణ, సంతోష్ చారి, నవీన్ గౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శులు శ్యామ్ భూషణం సాయి నరేందర్ సురేందర్ గౌడ్ కుమార్ నాయక్ పోచయ్య బిజెపి మెదక్ బిజెపి జిల్లా మండల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లాభాయ్ పటేల్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : చల్లా వెంకట్రాజం
- "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీసులు
- సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కార్యక్రమం






వేములవాడ (ప్రశ్న న్యూస్) సర్ధార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు శుక్రవారం 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ "సర్ధార్ వల్లాభాయ్ పటేల్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమైనవి. దేశ ఐక్యత,సమగ్రత కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని" తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యతా చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ వెంకట్రాజం, మండల విద్యాధికారి కిషన్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ రాజశేఖర్, సతీష్, రమేష్, ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ వనజల తనయుడు రాగి సుమంత్ వివాహం సుప్రియ తో హైదరాబాదులోని సప్త కన్వెన్షన్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ల. మల్లికార్జున్, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి,మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్, మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,లతోపాటు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, నాయకులు లింగా రెడ్డి, మోచి. కిషన్,సాదిక్ అలీ, మోహన్ నాయక్,శంకర్ గుప్తా, సత్యనారాయణ, గొర్రె వెంకట్ రెడ్డి,రఘురాం,స్వామి నాయక్,చంద్ పాషా తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమైనది.

**పదవి విరమణ పదవికి మాత్రమే కానీ మనిషికి కాదు.**

**నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు వారిని తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అమోఘం.**

**ఉపాధ్యాయులు వృత్తి కోసం కాదు బాధ్యత కోసం పని చేయాలి.**



మంథని ( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గ పరిధిలోని తాడిచెర్ల గ్రామంలోని మానేరు ప్రకృతి ఒడిలో బుడిబుడి నడకలు నేర్చి ప్రకృతిని పరమావధిగా భావించిన దాశరథి వారి ఇంటిలో తేజోమయుడుగా దాశరథి యశోదమ్మ ధరస్వాముల మొదటి సంతానంగా జన్మించి. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తాటిచెర్ల పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంథనిలో విద్యాభ్యాసం పూర్తి. టిటిసి కరీంనగర్ లో పూర్తిచేసి. ఎస్ఆర్ఆర్ కళాశాల కరీంనగర్లో బిఎస్సి డిగ్రీ పూర్తి చేసి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఈడీ పూర్తి చేసి డీఎస్సీ లో ఉద్యోగం పొంది తౌటం అండమ్మ లక్ష్మీనరసయ్య గారి కనిష్ట పుత్రిక అయినటువంటి హేమలతను వివాహము చేసుకొని ఇద్దరు పండంటి పిల్లలకు జన్మనిచ్చారు కొడుకు కూతురును మంచి ఉన్నత చదువులు చదివించారు. రాంబాబు సార్ మహా ముత్తారంలోనీ ములుగు వెల్లి లో మొట్టమొదట ఉపాధ్యాయునిగా పిల్లలకు విద్యా బోధన చేసిన. గురువు రాంబాబు రాణించడమే కాకుండా. పిల్లలకు ఎన్నో ఉన్నతమైన బాల్య దశ నుండే బోధిస్తూ "బాల్య దశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది అనడంలో అతిశయోక్తి లేదు" తరగతి నాలుగు గోడల మధ్య ఎందరో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దిన వ్యక్తి రాంబాబు సార్ ఆ గురువుకు శిశువులు ఏమిచ్చినా ఆయన రుణం తీర్చలేనిది. గురువు చెప్పిన చదువుతో శిశువులు గొప్పవాళ్ళు అయితే అదే గురువుకు గొప్ప బహుమానం. అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి రాంబాబు సార్. ములుగు వెల్లి నుండి ఖానాపూర్ పాఠశాలలో గురువుగా బోధన చేసి జేబీఎస్ పాఠశాలలో విద్యా బోధన చేసి రామకృష్ణాపూర్ ఇప్పలపల్లి లో కూడా విద్యా బోధన చేసి అక్కడి నుండి కమలాపూర్ లోనీ వంగపల్లి పాఠశాలలో విద్యా బోధన చేసి కమాన్పూర్లో కూడా విద్యా బోధన చేసి ఖమ్మంపల్లి హైస్కూల్లో హెడ్మాస్టర్ గా పని చేసి పదవి విరమణ ఇక్కడే పొందడం విద్యార్థులకు ఆ ఖమ్మంపల్లి ప్రజలకు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందంగా భావించారు. విద్యార్థినీ విద్యార్థులు తన తోటి టీచర్లు రాంబాబు సార్కు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు పలికి వృత్తిరీత్యా పదవి విరమణ కానీ సమాజ సేవకు జీవితాన్ని త్యాగం చేయాలని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయన శేష జీవితాన్ని ఆయన భార్య పిల్లలతో ఆనందంగా హాల్లాదకరంగా సంతోషంగా గడిపి సమాజసేవకు పునరంకితం కావాలని కోరుకుంటున్నారు.

# మీడియా కార్మికుల రక్షణ సంక్షేమం కోసం
# సమగ్ర చట్టాన్ని రూపొందించండి

**-బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాతావ్ డిమాండ్**
**- మీడియా రంగం రక్షణ, సంక్షేమం కోసం పోరాడుతున్న శాంత్ ప్రకాష్ జాతావ్ కి ధన్యవాదాలు**
**- నాలి మధుసూదన్ యాదవ్**

**గూడూరు ( ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్, టెలివిజన్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న వారందరికీ ఉపాధి భద్రతా బీమా పెన్షన్ న్యాయమైన వేతనాలు అందేలా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ (బి జె ఎం ఎస్) భారత ప్రభుత్వాన్ని కోరిందని ఆంధ్రప్రదేశ్ బిజెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాతావ్ ఢిల్లీలో మాట్లాడుతూ జర్నలిస్టులు కెమెరామెన్ లు సంపాదకులు మరియు ఇతర మీడియా నిపుణులు ప్రజాస్వామ్యం యొక్క నాలుగవ స్తంభానికి వెన్నెముక అని, అయినప్పటికీ వారి హక్కులు, ఉద్యోగ భద్రత సంక్షేమ ప్రయోజనాలను పరిరక్షించే నిర్దిష్ట చట్టపరమైన నిబంధనలు లేవని భారత ప్రభుత్వం ముందు ఉంచారని నాలి మధుసూదన్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా మా జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాతావ్ కొన్ని ముఖ్యమైన డిమాండ్లను భారత ప్రభుత్వం ముందు ఉంచారని వాటిలో ముఖ్యమైనటివి ప్రింట్, టీవీ, డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలోని ఉద్యోగులందరినీ కవర్ చేసే కొత్త మీడియా వర్కర్స్ రక్షణ మరియు సంక్షేమం చట్టం అమలు చేయాలని, అన్ని వర్గాల మీడియా ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు మరియు ఏకరీతి సేవ పరిస్థితులను నిర్ధారించడానికి మీడియా వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులపై దాడి బెదిరింపు లేదా వేధింపుల కేసులను నిర్వహించడానికి మీడియా భద్రత మరియు ఫిర్యాదుల పరిష్కార కమిషన్ కు ఏర్పాటు చేయాలని, మీడియా నిపుణుల కోసం బీమా పెన్షన్ ఆరోగ్య సంరక్షణ ఉద్యోగ భద్రత కోసం చట్టబద్ధమైన నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారని నాలి మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలి మధుసూదన్ యాదవ్ వివిధ మీడియా రంగాలలోని ఉద్యోగం చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతున్న శాంత్ ప్రకాష్ జాతావ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు - ఓజిలి పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాలు**
**- ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు - భారీ గా రక్తదానం చేసిన యువత**






**ఓజిలి (ప్రశ్న న్యూస్)** రక్తదానం ప్రాణదానంతో సమానమని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు అన్నారు. ఓజిలి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా గురువారం నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆదేశాలతో నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు అధ్యక్షతన ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు చేతుల మీద రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు , ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్, దొరవారి సత్రం ,అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు,ఓజిలి మండల లోని నలుమూలలో నుంచి పెద్ద సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ కలిసి 100 మందికి పైగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీసుల త్యాగాలు, బలిదానాలను ప్రజలు గుర్తించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలన్నారు. అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. యువత సన్మార్గంలో పయనించి శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడా లని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరిం చాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు ఉండవని, పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించారు. అనంతరం రక్తదానం చేసిన యువత యువకులను ప్రత్యేకంగా అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రశంస పత్రం అందజేశారు. ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్,దొరవారి సత్రం ఎస్సై అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు, పోలిస్ సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రవేటికరణ విధానాలపై ఉద్యమాలకు సిద్దమవ్వాలి: యం.ఎస్.మూర్తి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 1920 అక్టోబర్ 31న స్థాపించబడిన ఏఐటీయూసీ, 106 ఏళ్ల చరిత్రలో 44 కార్మిక చట్టాలను సాధించిందని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ఏర్పాటుకు పోరాడిన చరిత్ర ఏఐటియుసి దని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యం.ఎస్ మూర్తి అన్నారు. ఏఐటియూసి 106 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మలక్ పేట్ యం.ఎన్. ఏరియా ఆస్పతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటియూసి జండాను ఆవిష్కరించిన అనంతరం ఉద్యోగులని ఉద్దేశించి మాట్లాడుతు ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తున్నాయని విమర్శించారు, దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఉద్యమాలకు సిద్దమయే సమయం ఆసన్నమయిదని పిలుపు నిచ్చారు.

### పదవి విరమణ సన్మానం

మలక్ పేట్ యం.ఎన్. ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్. పి.వి.రాజు, యంఎన్ఓ. యల్లయ్య పదవి విరమణ చేయుచున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గోన్న సూపరింటెండెంట్. డాక్టర్ త్రిలోక్ శ్యాం మాట్లాడుతు ప్రతి ఉద్యోగికి తన సర్వీస్ కాలంలో అందించి సేవలను పదవి విరమణ చేసిన తర్వాత కూడా గుర్తించుకునే విధంగా పని చేయాలని, ఉద్యోగులకు సూచిస్తు పదవి విరమణ చేయుచున్న పి.వి.రాజు, యల్లయ్యలు విధి నిర్వహణలో అందించిన విశిష్ట సేవలను కొనియాడుచు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఓ. డాక్టర్.రాకేష్ నాయక్, ఏ.ఓ.డాక్టర్. సాయికిరణ్, నర్సింగ్ సూపరింటెండెంట్. అధిలక్ష్మి, రిటైర్డ్ ఏఓ. కరుణాకర్, టీజియంఈయూ రాష్ట్ర అధ్యక్షులు యం.ఎస్.మూర్తి, సీనియర్ పార్మసీ ఆఫీసర్. వీరేష్ బాబు తదితరులు పాల్గోన్నారు.

## పర్యాటక ఖిల్లా.. ప్రకృతి సంపద గుల్ల

ములుగు, : ఆధ్యాత్మికం.. చారిత్రకం.. ప్రకృతి రమణీయతకు నిలయం ములుగు జిల్లా. అక్రమార్కులు స్వలాభం కోసం ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. భారీ యంత్రాలు పెట్టి గుట్టలను గుల్ల చేస్తున్నారు. మొరం తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు. పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పోవడం అక్రమార్కులకు వరంగా మారింది. రేయింబవళ్లు మొరం తరలిస్తూ ప్రకృతి సంపదను దోచుకుంటున్నారు.

## దేశ సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించాలి..!

మెదక్, : ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని హత్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ నుంచి దేవులపల్లి వరకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించాలనే ఉద్దేశంతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు, యువకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనిశా వలలో ట్రాన్స్‌కో మెదక్ డీఈ

నర్సాపూర్, : విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేసేందుకు లంచం తీసుకుంటూ ట్రాన్స్‌కో డీఈ అనిశా వలలో చిక్కిన ఘటన జిల్లా కేంద్రం మెదక్‌లో జరిగింది. అనిశా డీఎస్పీ సుదర్శన్ తెలిపిన ప్రకారం పాపన్నపేట మండలం సీతానగర్ గ్రామానికి చెందిన భాస్కర్ కోళ్లఫాంలో విద్యుత్తు నియంత్రిక ఏర్పాటుకు జిల్లా విద్యుత్తు శాఖలో మెదక్ డివిజన్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ చాంద్ షరీఫ్ పాషాను సంప్రదించారు. ఇందుకోసం రూ.30 వేలు ఇవ్వాలని డీఈ అడగడంతో భాస్కర్ సమ్మతించాడు. ఇందులో భాగంగా ఈ నెల 20వ తేదీన డీఈకి సంబంధించిన వ్యక్తికి రూ.9 వేలు ఫోన్‌పే ద్వారా పంపించాడు. అయినా నియంత్రిక మంజూరు చేయకపోవడంతో ఈ నెల 27వ తేదీన అనిశా అధికారులను బాధితుడు సంప్రందించాడు. వారి సూచన మేరకు డీఈ కార్యాలయంలో మిగతా డబ్బులు రూ.21 వేలు డీఈకి ఇస్తుండగా, అనిశా అధికారులు దాడి చేసి షేక్ చాంద్ షరీఫ్ పాషాను అదుపులోకి తీసుకున్నారు.

## పని చేసిన కంపెనీలో చోరీ చేసి.. పోలీసులకు చిక్కి..

సిద్దిపేట, : ప్రైవేట్ సెల్ టవర్ నుంచి ఆర్టీఎక్స్ యూనిట్లను అపహరిస్తున్న వ్యక్తిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్పీ మహేందర్ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని పెద్దబజార్ లో ఉన్న ఓ ప్రైవేట్ సెల్ టవర్ నుంచి ఆర్టీఎక్స్ యూనిట్‌లు చోరీకి గురయ్యాయని బుధవారం కంపెనీకి చెందిన విజిలెన్స్ బాధ్యులు బాలమురళీకృష్ణ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ సీఐ మహేష్ విచారణ చేపట్టారు. సీసీకెమెరాల ఆధారంగా హవేలిఘనపూర్ మండలం బూర్గుపల్లి తండాకు చెందిన రమావత్ రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## ఆశలు మొంథాం నీళ్లలో..!

మునుగోడు, : ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఏకధాటిగా కురిసిన వర్షం వరి రైతుల ఆశలను నిండా ముంచింది. 61 మండలాల్లోని 571 గ్రామాల్లో మరో 15 రోజుల్లో కోత చేయాల్సిన 89,773 ఎకరాల వరి పైరు వాన, వరదధాటికి కొన్ని చోట్ల అడ్డం పడగా, మరికొన్ని చోట్ల వరదనీటిలో మునిగి ఉన్నాయని వ్యవసాయాధికారులు ప్రాథమిక అంచనాలను సిద్ధం చేశారు. ఇలాంటి సందర్భాల్లో పంటకోత చేయడం తమకు సవాలుతో కూడుకున్న పని అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. నేలవాలిన పైరును యంత్రాలు కోసినా.. కొంత మేర చేతికిరాదని వాపోతున్నారు. అడ్డం పడిన పంట నేలలో తేమ అధికంగా ఉంటే మొలక వచ్చే అవకాశాలున్నాయని ఆవేదన చెందుతున్నారు. వర్షం తమకు నష్టాన్ని మిగిల్చిందని కన్నీరు పెట్టుకుంటున్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు తగిన సూచనలు పాటించాలంటూ వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## మనసున్న ఊరు.. మన మోత్కూరు



నాగార్జునసాగర్, : ఆపదలో ఉన్నారని తెలిస్తే.. ఆర్థిక సాయం అందించేందుకు బృంద సభ్యుల్లోని దాతృత్వాన్ని తట్టిలేపుతోంది 'మన మోత్కూరు' వాట్సప్ గ్రూప్. పేదల కష్టాలను తీర్చేందుకు తమవంతు చేయూతనందిస్తూ, సామాజిక సేవలో మేమున్నామంటూ ఈ బృంద ప్రతినిధులు వాట్సప్ గ్రూపులకే కొత్త నిర్వచనం చూపుతున్నారు. సాయం ఆశించే పేదలు, బాధిత కుటుంబాలు 'మన మోత్కూరు' వాట్సప్ గ్రూపును ఆశ్రయిస్తున్నాయంటే ఈ బృంద నిర్వాహకుల పనితీరుకు, సేవాతత్పరతకు అద్దం పడుతోంది.

## పల్లెల్లో.. కాలుష్యం మరకలు

భువనగిరి, : ప్రమాదకర వ్యర్థాలను పారబోస్తూ.. పచ్చటి పల్లె సీమలను కాలుష్యమయంగా మారుస్తున్నాయి పరిశ్రమలు.. హైదరాబాద్ పారిశ్రామిక వాడల నుంచి తీసుకొచ్చి జిల్లాలోని మూరుమూల గ్రామాల్లో పోస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా.. అధికారుల నిఘా కొరవడింది. మోటకొండూరు, వలిగొండ, అడ్డగూడూరు, బీబీనగర్, చౌటుప్పల్, పోచంపల్లి, భువనగిరి మండలాల్లోని పలు గ్రామాల్లో కాలుష్య వ్యర్థాలను ఇష్టానుసారంగా వేస్తున్నారు. కొందరు రాత్రి పూట రసాయన వ్యర్థాల ద్రావణాలను ట్యాంకర్ల ద్వారా తెచ్చి బీబీనగర్, భువనగిరి చెరువులు, చౌటుప్పల్ మండలాల్లో పలు గ్రామాల్లో పారబోసిన ఘటనలు గతంలో జరిగాయి.

## రైతులకు మద్దతు ధర
## సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

బోధన్, : తెలంగాణ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించేందుకు మార్క్‌ఫెడ్, నఫేడ్ ద్వారా సోయాబీన్ కొనుగోళ్లు చేపట్టింది.

బోధన్/సాలూర మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. క్వింటాలుకు రూ.5,328 మద్దతు ధర చెల్లిస్తామని, దీనివల్ల రైతులు దళారుల దోపిడీకి గురికాకుండా సరైన ధర పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శశి భూషణ్, ఎంపిడిఓ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ అల్లే జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పోలీసులు 3కెరన్‌తో
## సమన్వయ దివాస్ నిర్వహణ

నిజామాబాద్ అర్బన్, : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా, రాష్ట్రీయ సమన్వయ దివాస్‌ను పురస్కరించుకుని బోధన్ గ్రామీణ పోలీసులు శుక్రవారం ఉదయం 3 కె రన్ నిర్వహించారు. సాలూర మండలం సాలూర క్యాంప్ నుండి జాడి గ్రామం వరకు జరిగిన ఈ పరుగులో పోలీసులు, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడవలసిన ఆవశ్యకతను ఎస్సై మచ్చేందర్ రెడ్డి యువతకు వివరించారు.

# అగ్రవర్ణలకు ఒక న్యాయం..?
# అల్ప హరులకు ఒక న్యాయమా..?

- ఎస్టీ సామాజిక వర్గంపై ఎందుకంత వివక్ష...?
- మిగతా అక్రమ నిర్మాణలను ఎందుకు కూల్చలేదు
- ఒకటి రెండు బిల్డింగ్ లు పట్టణంలో నామ మాత్రంగా కూల్చివేత
- మిగతా అక్రమ నిర్మాణలను వెంటనే కూల్చాలి
- దళిత సంఘాల, ప్రజా సంఘాల డిమాండ్



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథనిలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం...? అల్ప హరులకు ఒక న్యాయమా..? అన్నట్టుగా ఉందని చర్చించుకుంటున్నారు. దీనికి కారణం మంథని పట్టణంలోని మాజీ కౌన్సిలర్ కుర్ర లింగయ్య ఈ కుర్ర లింగయ్య నిర్మించుకున్న బిల్డింగును అక్రమ కట్టడమని కూల్చివేశారు. కానీ మంథని పట్టణంతోపాటు మండలంలో అనేక అక్రమ కట్టడాలు ఉన్నాయి. వాటిపై అనేక ఫిర్యాదులు కూడా వెళ్లాయి. హైకోర్టులో బాధితులు ఫిల్ కూడా వేశారు. అట్టి నిర్మాణాలను కూల్చివేయాలని కోర్టు నుండి తీర్పు కూడా వచ్చింది.నామమాత్రంగా ఒకటి రెండు కూల్చివేసినట్టు చేశారు. కానీ మిగతా వాటి పై ఇప్పటికి కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తెలిస్తే దొంగ తెలవకపోతే దొర అనే సందంగా మంథని మున్సిపాలిటీ వ్యవహారం ఉంది. దీనికి కారణం ఏంటో అధికారులు నోరు మేదపడటం లేదు. పేదవాడు ఒక చిన్న ఇల్లు కట్టుకోవడానికి వాళ్ళు ఆంక్షలు విధిస్తారు. అదే డబ్బున్నోడు రాజకీయ పలుకుబడి ఉన్నోడు అధికారం ఉన్నోడు ఏది చెప్తే అదే నడుస్తుంది అన్నట్టుగా ఈ మంథని మున్సిపాలిటీ పరిస్థితి ఇలా ఉంది.వారికి ధనవంతులకు చట్టం చుట్టంలా మారుతుంది పేదవానికి చట్టం అధోగాతి పాలు చేస్తుంది.. మంథని పెద్దపెల్లి కి వెలె ప్రధాన రహదారి అనుకోని ఉన్న ఓల్లాల సత్యనారాయణ తన కూతురు పేరు మీద ఉన్న నిర్మాణాన్ని అక్రమ నిర్మాణమని చెప్పి నామమాత్రంగా కూల్చారు. అదేవిధంగా పట్టణంలోని అగ్ర వర్ణ సామాజిక వర్గం చెందిన వ్యక్తిది కూడా అక్రమం నిర్మాణమని కోర్టు తీర్పు ఉన్నప్పటికీ కేవలం ప్రహరి గోడనే కూల్చివేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. దీన్ని బట్టి చూస్తే పేదోడికి ఒక న్యాయం ఉన్నోడికి ఒక న్యాయమా .... అని మంథనిలో ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. అదేవిధంగా మంథనిలో ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించిన కట్టడాలు ఎన్నో ఉన్నాయి. వాటిని వదిలేసి ఎస్సీ ,ఎస్టీ, బీసీ సామాజిక వర్గం నిర్మించుకున్న బిల్డింగులు మాత్రమే అక్రమమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏ పార్టీ అధికారం వస్తే ఆ పార్టీలోకి అగ్రవర్ణాలు పెత్తనం చెల్లిస్తూ.... కొమ్ముకాస్తున్నారు.ఇది ఆయా పార్టీ అదికార పార్టీ నాయకులు గమనించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అదే విధంగా రాజకీయ అధికారం డబ్బుకు తలోగ్గకుండా అధికారులు మిగతా అక్రమ నిర్మాణలపై దృష్టి పెట్టి వెంటనే వాటిని మొత్తం కూల్చాలనీ దళిత సంఘాల, ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఏ ఐ టి యు సి 106వ
# ఆవిరి బావ దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి (ప్రశ్న న్యూస్)** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర నాయకురాలు పారిజాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ హాజరైనారు. ఏఐటియుసి మండల కార్యదర్శి దండు రమేష్ ఏఐటియుసి జండాను ఎగరవేసినారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్, తండు రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అన్నారు.1920 వ సంవత్సరంలో ఆవిర్భవించిన తర్వాత అనేక కార్మిక చట్టాలు వచ్చాయని 1921లో ప్రాక్టీస్ యాక్టుకు సవరణ చేయించుకున్నాము. అలాగే 1923 కార్మిక నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ సవరణ చేయించుకున్నామని తెలియజేశారు. కార్మిక వర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్రంలో కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషిచేసి అసాధారణ త్యాగాలు బలిదానాలు, పోలీస్ దాస్టికాలు, పెట్టుబడిదారుల గుండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్ ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని తెలియజేశారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు జి నాగరాజు, ఎండి అన్వర్, బి ఐలయ్య, కే ప్రమీల, ఆండాలు, ఇస్తారి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్ ధనలక్ష్మి, జే మనోహర, డి కృష్ణకుమారి, కే కుమారి, పి సుశీల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో చతికిలబడ్డ కూటమి ప్రభుత్వం

- మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి
- ప్రజల తరపున మా పోరాటం ఆగదు
- ప్రభుత్వాన్ని హెచ్చిరించిన మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ అత్యంత దుర్మార్గం
- అయిన వారికి కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రయివేటు రాగం
- నాలుగుదఫాల నీ పాలనలో ఒక్క ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మించావా?
- కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన పాదర్తి హరనాథ్ రెడ్డి
- ఆచార్ల పార్లపల్లిలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** కూటమి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో చతికిల బడిందని ప్రభుత్వ రంగంలో ఉన్న మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ మొత్తాన్ని చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రయివేటుకు అప్పగించే ప్రయత్నం అత్యంత దుర్మార్గమని విద్య, వైద్యం అన్ని రంగంలో కూటమి ప్రభుత్వం పెయిల్ అయ్యిందని వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అన్నారు. ఓజిలి మండలం కొండవల్లిపాడు పంచాయతీ పరిధిలోని ఆచార్ల పార్లపల్లి గ్రామంలో సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజలనుంచి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... ఏకంగా కేబినెట్ లోనే ప్రభుత్వ వైద్య కాలేజీలతో పాటు ఆరోగ్యశ్రీ ప్రయివేటీకరణ చేస్తూ.. నిస్సిగ్గుగా ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి, అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వం దేశంలో మరొకటి ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయివేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ప్రజలకిచ్చిన హామీల అమల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం.. దాన్నుంచి దృష్టి మరల్చేందుకు చేపడుతున్న కక్ష సాధింపులు చర్యలు తారాస్థాయికి చేరాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్యరంగంపై కూటమి ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలు, దుర్మార్గాలు పరాకాష్టకు చేరాయి. రాష్ట్రంలో ఉన్న ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఈ ప్రభుత్వ వైఖరిని కచ్చితంగా గమనించాలి. సాధారణంగా ఏ ప్రభుత్వంలోనైనా ఒక విభాగాన్నో, సంస్థనో ప్రయివేటీకరణ చేయడం సహజం. కానీ దేశంలో ఎవ్వరికీ సాధ్యపడని విధంగా, మొట్టమొదటిసారిగా ఏకంగా ఒక శాఖనే ప్రయివేటుకు అప్పగిస్తున్న దౌర్భగ్య చరిత్ర చంద్రబాబు నాయుడుదే.వైద్య, ఆరోగ్యశాఖలో ఉన్న అన్ని వ్యవస్థలనూ ఇదే బాటపట్టిస్తున్నాడు. కేబినెట్ సమావేశంలోనే మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేయాలన్న నిర్ణయంతో పాటు, ప్రభుత్వ పరంలో ఉన్న ట్రస్ట్ విధానం నుంచి ఆరోగ్యశ్రీని, ప్రయివేటు బీమా సంస్థలకు కట్టబెట్టాలన్న దుర్మార్గమైన నిర్ణయాలు తీసుకుంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి,ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు,కాకాన్ రవి, జమళ్ళ రవి యాదవ్, ఆజ్మతుల్లా, పిందుకూరు మధుసూదన్ రెడ్డి, ఉగ్గుమూడి సంతోష్ రెడ్డి, చిట్టేటి తిరుపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ
# దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

- ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె. నారాయణ పిలుపు



**గూడూరు (ప్రశ్న న్యూస్)** ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి కె. నారాయణ పిలుపునిచ్చారు. గురువారం గూడూరు సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 31న నిర్వహించే ఆవిర్భావ దినోత్సవానికి ఆటో యూనియన్, ముఠా వర్కర్స్, మున్సిపల్, మెడికల్, భవన నిర్మాణ కార్మికులు హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. బీజేపీ ప్రభుత్వం 44 లేబర్ కోడ్ లను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందన్నారు. ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు వై. సునీల్ మాట్లాడుతూ దేశంలోనే తొలి ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. యూనియన్ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ, ఏఐవైఎఫ్, ఇన్సాఫ్ నాయకులు శశి కుమార్, కె. నారాయణ, వై. సునీల్, షేక్ జమాలుల్లా, షేక్ ఇలియాజ్ (మున్నా) తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ఘనంగా ఇందిరా గాంధీ
# వర్ధంతి వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు– మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు భారత దేశ మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి,భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో గల ఇందిరా గాంధీ విగ్రహనికి,కిష్టాపూర్ గ్రామంలోని అర్చన కాలనీలో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని



పేర్కొన్నారుఎం. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఇందిరా గాంధీ అని, ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్బంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను,ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని,గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం అయిందన్నారు చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు కొడే మహేష్ కురుమ,చీర్ల రమేష్ కురుమ,టైలర్ రాజు గౌడ్,ధాత్రిక లింగం వంజరి,రేగు సాయి కిరణ్ కురుమ,ఆంజనేయులు,పెంజర్ల లక్ష్మన్ యాదవ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సంతకమే..మీ పిల్లల భవిష్యత్తు

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- కోటి సంతకాలతో ప్రజల్లో చైతన్యం మాజీ ఎమ్మెల్యే కిలివేటి
- వైద్య కళాశాలల ప్రైవేటీకరణనుఅడ్డుకుంటాం
- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దాం
- కూటమి విధానాలను ఎండగడదాం
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం
- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపు
- కూటమి సర్కార్ తీరును ఎండగట్టిన వైయస్ఆర్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- ఇలా అబద్దాలు చెప్పడానికి సిగ్గుపడని కూటమి సర్కార్
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై మాజీ సీఎం జగన్ 'కోటి సంతకాల యజ్ఞం'..
- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఉధృతమైన కోటి సంతకాల ప్రజా ఉద్యమం



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తెచ్చిందని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే వైయస్ఆర్‌సీపీ అడ్డుకుంటుందని పేదలకు మంచి జరగాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రతి పనిని నీరుగారుస్తూ కూటమి నేతలు రాక్షాసానందం పొందుతున్నారని వైద్య విద్యను పేదలకు దూరం చేస్తే ప్రజలు సహించరని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని సుళ్ళూరుపేట మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం ఓజిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా సుళ్ళూరుపేట మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిలివేటి సంజీవయ్య రచ్చబండ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ వస్తుంది. సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల నుంచి సంతకాల సేకరించిన జరుగుతుందన్నారు. సందర్భంగా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఓజిలి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వంప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తెచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, రెడ్డిఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, మహిళా పార్టీ అధ్యక్షురాలు పిండుకూరు మౌనిక రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, ఏకశిరి గోపాలయ్య, మాజీ సర్పంచ్ ఆరని దిలీప్ కుమార్ రెడ్డి, నాయకులు కొండూరు దామోదర్ రాజు, సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, కాకాన్ రవి, జమళ్ళ రవి యాదవ్, ఆజ్మతుల్లా, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, ఉగ్గుమూడి సంతోష్ రెడ్డి, గోపాలయ, చిట్టేటి తిరుపాలయ్య, దాసరి సాయి, మహేష్, శంకరయ్య, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం: వినయ్ సన్నీ గౌడ్

- కేటీఆర్‌ని కలిసిన ఆస్ట్రేలియా బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు
- ప్రజా ఆదరణ ఉన్న నాయకుడు కేసీఆర్
- కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపు ఖాయమని బిఆర్ఎస్ ఆస్ట్రేలియా యూత్ అధ్యక్షులు వినయ్ సన్నీ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలో తాను చేసే పార్టీ కార్యక్రమాలను గురించి వినయ్ సన్నీ గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా వినయ్ సన్నీ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు దక్కుతుందని యువతకు ఉద్యోగ అవకాశాలు, బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేసిన ఘనత కెసిఆర్ అని, ఎన్నికల సమయంలో ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్తారని, 42 శాతం రిజర్వేషన్లను అమలు పరచాలని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మీలాంటి యువతకు పార్టీ లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, బిఆర్ఎస్ ఆస్ట్రేలియా విక్టోరియా కన్వీనర్ సాయిరాం కొప్పు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడ్చల్ బస్ డిపో నుండి కార్తీక మాసం కోసం ప్రత్యేక బస్సులు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మేడ్చల్ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం కార్తీక మాసం సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షణ, పౌర్ణమి రోజున దర్శనార్థమై ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. నవంబర్ 4 నుండి 7 వరకు మేడ్చల్ నుండి అరుణాచలం, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ కు 02 సూపర్ లగ్జరీ బస్సులు కూడా నడపనున్నట్లు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ సర్వీసులకు ఛార్జీ పెద్దలకు రూ.4,000 వేలు పిల్లలకు రూ.2500 వేలు మాత్రమే నని ఇతర వివరాలకు 9849737131 లేదా 9959226152 సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ డిపో మేనేజర్ ఎ.సుధాకర్ తెలిపారు.

# ఏక్తా దివాస్ రన్‌కు విశేష స్పందన

- పాల్గొన్న డిసిపి కోటిరెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పి.యస్ పరిధిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా మేడ్చల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్తా దివస్ రన్ కు విశేష స్పందన లభించింది. మేడ్చల్ అయోధ్య చౌరస్తా నుండి మేడ్చల్ పట్టణం వరకు ఏక్తా దివస్ రన్ ను నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన ఈ రన్ ను మేడ్చల్ డి.సి.పి కోటి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.సి.పి మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీసుల అమరవీరుల దినోత్సవాలు నిర్వహించడంతోపాటు గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. జాతి సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ ఎక్తా దివాస్ రన్ లో అడిషినల్ డి.సి.పి పురుషోత్తం, మేడ్చల్ ఏ.సి.పి శంకర్ రెడ్డి,, మేడ్చల్, పేట్ బషీరాబాద్, దుండిగల్, సూరారం పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులని, విద్యార్థులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** బిజెపి ఆధ్వర్యంలో భారతరత్న సర్దార్ వల్లభాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి బిజెపి సీనియర్ నేతలు రామన్న గారి శ్రీనివాస్ గౌడ్, చెరువు కొమ్ము శ్రీనివాస్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించిన ధీరుడని కొనియాడారు. దేశంలో 550కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసిన ఉక్కు మనిషి ని తెలిపారు భారత తొలి ఉప ప్రధాని గా ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ చొరవతో నిజాం రజాకార్ల అరాచకాల నుండి తెలంగాణ హైదరాబాద్ రాష్ట్ర స్టేట్ ను 1948 సెప్టెంబర్ 27న విముక్తి చేయడం జరిగింది అన్నారు. తెలంగాణ హైదరాబాద్ స్టేట్ ప్రజలుగా ఎప్పటికీ సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం యువతి మృతి





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా కండ్లకోయ చౌరస్తా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందింది. ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు బైకును ఢీకొట్టడంతో అదుపు తప్పిన బైక్ వెనుక ఉన్న యువతి ( 20 ) కింద పడిపోగా ఆమె తలపై నుండి బస్సు వెళ్లడంతో ఆ యువతి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు మేడ్చల్ జిల్లా గిర్మాపూర్ గ్రామ నివాసి, కీర్తన ( 20 ) గా గుర్తించారు. ప్రవేట్ ఉద్యోగిని గా పనిచేస్తుంది. తన అన్న కూతురు మృతి కి కారణమైన ఆర్.టి.సి డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన మృతురాలి బంధువు ప్రభాకర్ డిమాండ్ చేశారు మృతురాలు పెద్దనాన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణం లో మేడ్చల్ బిజెపి నగర శాఖ అధ్యక్షురాలు జె. శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ హరినాథ్ బిజెపి రాష్ట్ర నేత పాతూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ చొరవతో నిజాం రజాకర్ల అరాచకాల నుండి తెలంగాణ హైదరాబాద్ రాష్ట్ర స్టేట్ ను 1948 సెప్టెంబర్ 27 నా విముక్తి చేయడం జరిగిందన్నారు. అప్పటికే మూడు సంవత్సరాల నుండి అమాయక కూలీనాలి, శ్రమిక వ్యవసాయ పేద మధ్యతరగతి ప్రజలపై నిజాం రజాకార్లు దేశముఖ్ భూస్వాముల సహకారం తో వ్యవసాయ ఉత్పత్తులను, భూములను మాన ప్రాణాల దోపిడీ చేయించి ప్రజలను పిడించి నరకయాతనకు గురి చేశారని గుర్తు చేశారు. నిజాం రజాకార్లు భూస్వాములు. తెలంగాణ హైదరాబాద్ స్టేట్ ప్రజలుగా ఎప్పటికి సర్దార్ పటేల్ కు రుణపడి ఉంటామన్నారు. నిజాం రజాకాలతో కలిసి హైదరాబాద్ స్టేట్ ను పాకిస్తాన్ మాదిరిగ స్వతంత్ర ముస్లిం దేశంగా వజ్ర వైడుర్యలు సిరిసంపదలతో అలలాడుతున్న తెలంగాణ హైదరాబాద్ స్టేట్ ను ముస్లిం రాజ్యాంగ చేయాలన్న నిజాం ఆలోచనతో అన్ని విధాల ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. కానీ సర్దార్ పటేల్ ఉక్కు సకల్పం తో తెలంగాణ హైదరాబాద్ స్టేట్ తో సహా బ్రిటిష్ పాలకులు భరత్ లో మిగిల్చిన 640 సర్వస్వాతంత్ర సంస్థానాలను పూర్తిస్థాయి లో భారత దేశంలో విలీనం చేసుకోవడం, ఆ ఘనత సర్దార్ పటేల్కే దక్కుతుందని తెలిపారు. లేకుంటే భారత అప్పటి ప్రధాని నెహూరు మరో కాశ్మీర్ గా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చే ప్రయత్నం చేసేవారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు

# రన్ ఫర్ యూనిటీ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీ కాళహస్తిలో వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా రన్ ఫర్ యూనిటీ' ఐక్యతా పరుగు నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా శ్రీకాళహస్తిలోని థా స్కూల్ నందు డిఎస్పి ఎన్ఎస్ మూర్తి ఆధ్వర్యంలో పోలీసు శాఖ మరియు యువత విద్యార్థిని విద్యార్థులు ఐక్యతా పరుగు కార్యక్రమంలో పాల్గొని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అంటూ నినాదాలు చేస్తూ శ్రీకాళహస్తిలోని ద స్కూల్ ఆవరణ నుంచి వి ఎం సి సర్కిల్, గాలిగోపురం, సూపర్ బజార్, పెళ్లి మండపం , కుమార్ స్వామి తిప్ప, బస్టాండ్ వరకు రన్ కార్యక్రమం కొనసాగింది. డిఎస్పి ఎన్ఎస్ మూర్తి మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతలో దేశ ఐక్యత మరియు సమగ్రత స్ఫూర్తిని చాటుతుంది, అలాగే స్వాతంత్ర్యానంతర కాలంలో సంస్థానాలను ఏకం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు యువతకు మంచి స్ఫూర్తిని స్థాని తెలియజేశారు. మాదకద్రవ్యాల పై విద్యార్థులు యువత అవగాహన కల్పించుకొని మాదకద్రవ్యాలు అరికట్టేందుకు యువత ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని కోరారు.

## మహిళా విభాగ్ కాంగ్రెస్ భవన పునః నిర్మాణం చేస్తాం షేక్ కరీముల్లా



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** ప్రియదర్శిని మహిళా మండలి కార్యాలయము. శ్రీకాళహస్తి పట్టణంలోని నెహ్రూ రోడ్ లోనీ కాంగ్రెస్ పార్టీ ప్రియదర్శిని మహిళా మండలి భవనము కొన్ని సంవత్సరముల నుంచి మూత వెయ్యడంతో భావనము మరమత్తులకు వీలు లేకుండా శిథిలావస్థకు గురైనదని షేక్ కరీముల్లా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ అన్నారు. భవన పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సోనియా గాంధీ మంచ్ ఆంధ్ర రాష్ట్ర ప్రెసిడెంట్ అర్జున గురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర రావు, మాజీ జనరల్ సెక్రటరీ నిత్యానందం, ఫిరోజ్ పాల్గొనీ శిథిలావస్థకు చేరిన భవనాన్ని పరిశీలించి త్వరలో నూతన పునః నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. త్వరలో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయన చెప్పారు

# కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి అన్నారు. కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అనిఅన్నారు. గురువారం ఓజిలి మండలం లోని బట్ల కనుపూరు గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి , వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రైవేట్ కు అప్పగిస్తున్నామంటూ వాటిని మంత్రులు మరియు ఎమ్మెల్యేలు జోరుగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు. 14 ఏళ్ళు సీఎంగా పనిచేసిన అని చెప్పుకునే చంద్రబాబురాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాలేకపోయారని విమర్శించారు. పది మెడికల్ కళాశాలను పూర్తి చేయాలంటే రూ.4800 కోట్లు ఖర్చు అవుతుందని. మూడు లక్షల కోట్ల బడ్జెట్ గల రాష్ట్రంలో ప్రజారోగ్యానికి ఈ మొత్తాన్ని ఖర్చు చేయలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .

ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, , ఆజ్మతుల్లా, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, గడ్డం నాగిరెడ్డి,ముస్లిం మైనార్టీ మాజీ మండల అధ్యక్షులు అజమతుల్లా, సర్పంచ్ సురేష్ రెడ్డి, తరంగి ప్రసాద్ నాయుడు, సుబ్బానాయుడు, యనమల గురవయ్య, మురళి, వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్'

- నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి
- మాదిగ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి : పుట్ట రవి మాదిగ




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని "చలో హైదరాబాద్" నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి పుట్ట రవి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాపార్క్ నుంచి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని, ఎమ్మార్పీఎస్‌తో పాటు అనుబంధ సంఘాలు, కుల ప్రజా సంఘాలు, మతాలకు అతీతంగా అందరూ ఈ నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ కవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి మతోన్మాద చర్యలకు పాల్పడిన వారిపై సుమోటో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పుట్ట రవి మాదిగ డిమాండ్ చేశారు. ఇది అణగారిన వర్గాలపై దాడిగా భావించాల్సిన సందర్భమని పేర్కొంటూ, ప్రజలు, ప్రజాసంస్థలు, కవులు, కళాకారులు, రచయితలు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, న్యాయవాదులు ర్యాలీలో పాల్గొని నిరసన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, గుడిసె మనోజ్ కుమార్ మాదిగ, జింక ఎల్లయ్య మాదిగ, మచ్చ బుచ్చయ్య మాదిగ, జింక మల్లేశం, పండుగ శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం విద్యార్థినులకు అవగాహన

- ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలం
- బోయినిపల్లి మండల వైద్యాధికారి : డాక్టర్ కార్తీక్
- బోయినిపల్లి కేజీబీవీ లో ఆరోగ్య పరీక్షా శిబిరం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్,వైద్య బృందం బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ " ఆరోగ్యమే మహా భాగ్యం, ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలం. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి. హ్యాండ్‌వాష్ టెక్నిక్ పాటించడం, ఎనీమియా నివారణపై అవగాహన పెంపొందించుకోవాలి" అని సూచించారు. తరువాత హాస్టల్ కిచెన్‌ను పరిశీలించిన ఆయన, విద్యార్థినులకు పరిశుభ్రమైన ఆహారం అందించాల్సిందిగా సూచించారు. వంటకారిణులకు పలు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లింగవ్వ, హెల్త్ సూపర్వైజర్ హేమలత,అశోక్,ఆరోగ్య కార్యకర్త ఉషాదేవి,ఆశా వర్కర్ లత తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లు కాంగ్రెస్సేనట

## మరి తెలంగాణలో సాధ్యమా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆశ పడవచ్చు. కానీ ఆ ఆశకు హద్దు ఉండాలి అర్హత ఉండాలి. దానిని సాధించాలి అన్న తపన ఉండాలి. కష్టపడాలి. అందరినీ కలుపుకుపోవాలి. రాజకీయాల్లో నేతలకు ఆశలు ఎక్కువ. పదవీ వ్యామోహంతోపాటు, సంపాదించాలి కీలక పదవులు అలంకరించాలని ఆశపడతుంటారు. చాలా మందికి అవి నెరవేరవు. కొందరికి అదృష్టంతో కలిసి వస్తాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆశలు చూస్తే మాత్రం అత్యాశే అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఇక హైడ్రా, ధాన్యానికి బోనస్, పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2,500 సాయం, విద్యార్థినులకు స్కూటీలు వంటివి అమలుకు నోచుకోలేదు. హైడ్రా హైదరాబాద్ వాసులను దెబ్బతీస్తోంది. ఇలాంటి తరుణంలో హస్తం నేతలు తాము రాబోయే 30 ఏళ్లు అధికారంలో ఉంటామని వ్యాఖ్యానించడం కొత్త చర్చకు దారితీసింది. మొన్నటి వరకు రేవంత్‌రెడ్డి పదేళ్లు నేనే సీఎం అని ప్రకటించారు. ఇప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు 30 ఏళ్లు తమదే అధికారం అని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి గురించి 'మీడియాలోనే తెలిసింది, నాకు అధికారిక సమాచారం లేదు' అని చెప్పడం పార్టీలో అంతర్గత విభేదాలకు నిదర్శనం.

### ఆశా.. అత్యాశా.?

శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత, పార్టీ 'రైజింగ్ తెలంగాణ' విజన్‌తో ముందుకు సాగుతోంది.
ఆరు హామీల అమలు, ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి చర్యలు ప్రజల్లో బలం పెంచాయి. అయితే 30 ఏళ్లు అధికారం అత్యాశే అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బీజేపీ బలపడటం, బీఆర్ఎస్ పునరుద్ధరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో హామీలు నెరవర్చేకపోవడం పెద్ద మైనస్.

### బలమా, బలహీనతమా?

కాంగ్రెస్‌లో మంత్రులు బహిరంగంగా వ్యాఖలు వివాదాస్పదమవుతున్నాయి. దీనిపై శ్రీధర్‌బాబు స్పందిస్తూ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అని పేర్కొన్నారు. ఇది ఒకవైపు సానుకూలం.. మరోవైపు బలహీనత కూడా. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేనంత ప్రజాస్వామ్యం. ఇలాంటి పార్టీ ప్రజలను ఆకట్టుకుని 30 ఏళ్లు అధికారంలో ఉండడం అంత ఈజీ కాదు.

### సవాళ్లు.. అవకాశాలు..

తెలంగాణలో అధికార కాంగ్రెస్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అంతర్గత విభేదాలు, విపక్షాల పునరుజ్జీవనం, ఆర్థిక సమస్యలు. బీఆర్ఎస్ యువతను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. బీజేపీ జాతీయ అంశాలతో బలపడుతోంది. అయితే, యువత ఉద్యోగాలు, మహిళల సాధికారత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటివి పార్టీని బలపరుస్తాయి.

శ్రీధర్ బాబు వంటి నాయకులు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, ఏకత్వాన్ని కాపాడితే, ఈ కల సాధ్యం కావొచ్చు. కానీ రాజకీయ చరిత్ర చూస్తే, దీర్ఘకాలిక ఆధిపత్యం పాలసీలపై ఆధారపడి ఉంటుంది, వ్యక్తిగత వ్యాఖ్యలపై కాదు.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని ధైర్యాన్ని చూపిస్తున్నాయి, కానీ అవి పరీక్షల సూచనలు కూడా. 30 ఏళ్ల ఆధిపత్యం కలలు కాకుండా నిజమవ్వాలంటే, అంతర్గత ఏకత్వం, పారదర్శకత, ప్రజా సంక్షేమం మీద దృష్టి పెట్టాలి. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటారు - కాంగ్రెస్ దాన్ని అందిస్తే, ఈ కల నిజమవుతుంది. లేకపోతే, రాజకీయాల్లో ఆర్పు తప్పదు.

# కోమటిరెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తారా.?

## - పార్టీ మారుతున్నారా.? - అందులో నిజమెంత.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై కాంగ్రెస్ లోని ఒక వర్గం నేతలు ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఆయన పార్టీ మారుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్వరలో పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఆయనకు గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని పార్టీ హైకమాండ్ హామీ ఇచ్చింది. అయితే సామాజికవర్గ సమీకరణాలు, నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులుండటంతో పాటు కోమటిరెడ్డి కుటుంబంలో ఆయన సోదరుడు వెంకటరెడ్డి మంత్రిగా ఉండటం కూడా ఆయన మంత్రి పదవి రావడానికి ఇబ్బందిగా మారింది.

### గత కొంతకాలంగా..

కానీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు కుటుంబం, కులం, జిల్లాతో ముడిపెట్టి మంత్రి పదవిని కొందరు కావాలని ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గత కొంత కాలం నుంచి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డంపడుతుంది సీనియర్ నేత జానారెడ్డి అంటూ ఆయన మండిపడ్డారు కూడా. తనకు హోం మంత్రి పదవి కావాలని ఆఫ్ ది రికార్డులో చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తర్వాత అసలు మంత్రి పదవి రాకపోవడంతో ఆయన నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారతారంటూ జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే కాంగ్రెస్ లోని ఆయన ప్రత్యర్థి వర్గమే ఈ ప్రచారం చేస్తుందని ఆయనే చెబుతున్నారు.

### కోమటిరెడ్డి ఏమన్నారంటే.?

తాను పార్టీ మారే ప్రసక్తి లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కావాలని కొందరు పనిగట్టుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానిని మీడియా ముందు బహిరంగంగానే చెబుతానని, చాటుగా రాజకీయాలు చేసే అలవాటు తనకు లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని, తాను సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తనని చెప్పుకొచ్చారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాను పనిచేస్తానని, తన ముందు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే ఉందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు.

# అమరావతి పనుల్లో జాప్యం వద్దు

## - గడువులోగా పూర్తి చేయాల్సిందేనన్న చంద్రబాబు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా, రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

### రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలతో పాటు రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. అమరావతికి 'వరల్డ్ క్లాస్ సిటీ' లుక్ రావాలంటే ఆకాశహర్మ్యాలు (హైరైజ్ బిల్డింగులు) అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.



# కిషన్ రెడ్డి 'దేశద్రోహి' వ్యాఖ్యలు

## - తీవ్రంగా స్పందించిన అజారుద్దీన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తనకు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేత కిషన్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తనపై వచ్చినవి ఆరోపణలు మాత్రమేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు సరికాదని ఆయన అన్నారు. తనపై ఒక్క కేసులో కూడా నేరం రుజువు కాలేదని ఆయన స్పష్టం చేశారు. తన గురించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదని వ్యాఖ్యానించారు. తన దేశభక్తి గురించి విమర్శలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు మంత్రి పదవి రావడానికి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంత్రిగా అవకాశం కల్పించినందుకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు. మంత్రి పదవి దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశద్రోహులకు మంత్రి పదవి ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అజారుద్దీన్ పై విధంగా స్పందించారు.

# మావోయిస్టులను నిర్మూలించడం అసాధ్యం

## - మావోయిస్టు పార్టీలో నమ్మకద్రోహులు ఉన్నారన్న చంద్రన్న



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మావోయిస్టు పార్టీలో కొందరు నమ్మకద్రోహులు ఉన్నారని, బసవరాజు ఎన్‌కౌంటర్ వెనుక కోవర్ట్ ఆపరేషన్ జరిగిందని మాజీ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు పల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. 45 ఏళ్లుగా అజ్ఞాతంలో కొనసాగిన ఆయన, ఇటీవల తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టు పార్టీకి నష్టం వాటిల్లినప్పటికీ, పార్టీని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మావోయిస్టులను లేకుండా చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన ఆచరణ సాధ్యం కాదని పేర్కొన్నారు. తాను ఆయుధాలు తీసుకుని మూకుమ్మడిగా లొంగిపోవడాన్ని సమర్థించనని, కేవలం తన అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతం వీడానని చంద్రన్న స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడుకాపూర్‌కు చెందిన చంద్రన్న, 1979లో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ)తో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1980లో కిషన్‌జీ అనుచరుడిగా దండకారణ్యంలోకి ప్రవేశించి, 1981లో పీపుల్స్‌వార్‌లో చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2024 నాటికి కేంద్ర కమిటీ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించారు. అయితే, దీర్ఘకాలిక మోకాళ్ల వ్యాధితో ఆరోగ్యం క్షీణించడం, భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, పార్టీ నాయకత్వంతో ఏర్పడిన సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాల కారణంగా ఆయన లొంగిపోయినట్లు డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. సుదీర్ఘకాలం పార్టీలో కీలక పాత్ర పోషించిన చంద్రన్న చేసిన ఆరోపణలు తాజాగా కలకలం రేపుతున్నాయి.

# తెలంగాణలో సీనియర్లకు కీలక పదవులు

## - సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌కు కేబినెట్ హోదా




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనాపరంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీలోని ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలకు కేబినెట్ హోదాతో కూడిన ముఖ్యమైన పదవులను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. రామకృష్ణరావు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు (గవర్నమెంట్ అడ్వైజర్)గా నియమించారు. అదేవిధంగా, మంచిర్యాల ఎమ్మెల్యే కె. ప్రేమ్‌సాగర్ రావుకు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లైస్ కార్పొరేషన్) చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు పదవులకు కేబినెట్ హోదా కల్పించడం గమనార్హం. కొంతకాలంగా మంత్రివర్గంలో చోటు కోసం ఈ ఇద్దరు సీనియర్ నేతలు ఎదురుచూస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో, వారిని సంతృప్తిపరిచేందుకే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి అనుభవాన్ని ప్రభుత్వానికి ఉపయోగించుకోవడంతో పాటు, పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లయింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588